తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి : 02 | సంచిక 327 | హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి | శనివారం 3-5-2025 | పేజీలు : 12 | వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



# దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిన రాష్ట్రం

**- దేశానికే రోల్‌మోడల్ నిలిచిన రాష్ట్రం - తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో**

**- చాటిన ప్రతి ఒక్కరికీ అభినందనలు - 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం**

**న్యూఢిల్లీ, మే 2:** దేశవ్యాప్తంగా జరగబోయే ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియకు తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలవడం తనకెంతో గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "జనగణనలో కులగణనకు తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సీడబ్ల్యూసీ కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. నాలుగు గోడల మధ్య, నలుగురి ఆలోచనలతో కాకుండా.. మొత్తం పౌరసమాజం, తెలంగాణ మేధావులు, వివిధ కులసంఘాల నాయకులు, విద్యావేత్తల నుంచి అత్యంత పారదర్శకంగా సలహాలు, సూచనలు స్వీకరించి శాస్త్రీయంగా తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టిన విషయాన్ని సీడబ్ల్యూసీ తన తీర్మానంలో ప్రస్తావించింది. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియ విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవడం నాకెంతో గర్వకారణంగా ఉంది. అత్యద్భుతంగా, అత్యంత పారదర్శకంగా కులగణన నిర్వహించి తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో చాటిన ప్రతి ఒక్కరికీ మరోసారి నా అభినందనలు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు సీడబ్ల్యూసీ సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ తాము కేవలం కులాల లెక్కలు మాత్రమే తీయలేదని, వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన వెనుకబాటుతనాన్ని కచ్చితంగా నిర్ధారించామని చెప్పారు. ఇంత పకడ్బందీగా కులగణన గతంలో ఎప్పుడూ జరగలేదని తెలిపారు. తాము జరిపిన కులగణన ఆధారంగా అభివృద్ధి ఫలాలను, ఉపాధి కల్పనను అందించే విషయంపై చర్యలు ప్రారంభించామన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లకు నోటీసులు



**న్యూఢిల్లీ, మే 2:** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు శుక్రవారం ఇక్కడి ప్రత్యేక కోర్టు నోటీసులు పంపించింది. నేషనల్ హెరాల్డ్‌కు చెందిన స్థిరాస్తుల బదలాయింపులో మనీలాండరింగ్ జరిగిందని ఆరోపిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వారిపై కేసు నమోదు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ప్రత్యేక జడ్జి విశాల్ గోగ్నే...నిందితులకు వాదన వినిపించే హక్కు ఉందని పేర్కొంటూ నోటీసులు జారీ చేశారు. ఏ దశలోనయినా వినిపించే హక్కు కలిగించడం న్యాయమైన విచారణకు ఊపిరిపోస్తుందని వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను ఈ నెల ఎనిమిదో తేదీకి వాయుదా వేశారు. మూతపడిన నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆస్తుల బదలాయింపులో కాంగ్రెస్ నాయకులు క్రిమినల్ కుట్రకు, ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ బీజేపీ నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి 2014లో ప్రయివేటు క్రిమినల్ కంప్లయింట్ దాఖలు చేశారు. 2021 నుంచి ఈడీ దీనిపై దర్యాప్తు చేస్తోంది.

## మూడు సంస్థల ముష్కర దాడే

**ప్రాథమిక దర్యాప్తులో తేల్చిన ఎన్‌ఐఏ!**



న్యూఢిల్లీ, మే 2: పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేపట్టిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ).. లష్కరే తాయిబా ఉగ్రవాద సంస్థతోపాటు పాక్ ఆర్మీ, ఆ దేశ నిఘా సంస్థ ఐఎసఐల హస్తం ఉన్నట్టుగా తేల్చింది. పాక్ ఆర్మీ, ఐఎసఐల ఆదేశాల మేరకే.. లష్కరే తాయిబా సంస్థ ప్రధాన కార్యాలయంలోనే ఈ దాడికి ప్రణాళిక రచించినట్టు అంచనా వేసింది. ఎన్‌ఐఏ ప్రాథమిక దర్యాప్తు నివేదికలో ఈ వివరాలను పొందుపర్చినట్టు తెలిసింది. రక్షణ శాఖ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ ఆంగ్ల మీడియా సంస్థలు ఈ వివరాలను వెల్లడించాయి. ఈ కేసు దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాదులకు స్థానికంగా సహకారం అందించిన పలువురిని ఎన్‌ఐఏ అదుపులోకి తీసుకుని ప్రశ్నించింది. ఈ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడిలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు పాకిస్థాన్ ఉగ్రవాదులు హష్మి మూసా (అలియాస్ సులేమాన్), అలీభాయ్ (అలియాస్ తల్హా భాయ్).. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నేతలతో సంప్రదింపులు జరిపినట్టుగా గుర్తించింది.

**ఘటనా స్థలం త్రీడీ మ్యాపింగ్..**

ఉగ్రదాడి జరిగిన బైసరన్ ప్రాంతంలో అత్యాధునిక సాంకేతికత ఆధారంగా ఎన్‌ఐఏ పరిశీలన జరిపింది. మొత్తంగా 40 తూటా కాట్రిడ్జ్‌లను గుర్తించి, ఫోరెన్సిక్ రసాయన విశ్లేషణకు పంపింది. లైడార్ పరిజ్ఞానం, డ్రోన్ల వీడియోలు, శాటిలైట్ చిత్రాల సాయంతో ఘటనా స్థలం మొత్తాన్ని త్రీడీ మ్యాపింగ్ చేసి.. ఉగ్రవాదులు రాక, దాడి, తిరిగి పారిపోయిన అంశాలపై ఆధారాలను సిద్ధం చేసింది. అదే సమయంలో ఘటనకు ముందు, తర్వాత బైసరన్, పరిసర ప్రాంతాల్లో శాటిలైట్ ఫోన్ల వినియోగం వివరాలను సేకరించింది.

## మళ్లీ సీడబ్ల్యూసీకి 'పాలమూరు' డీపీఆర్

**అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశం**



**హైదరాబాద్, మే 2:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ)కు మళ్లీ పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మైనర్ ఇరిగేషన్‌లో మిగిలిన 45 టీఎంసీలు, బచావత్ ట్రైబ్యునల్ వెసులుబాటులో దక్కిన 45 టీఎంసీలు కలిపి 90 టీఎంసీలతో డీపీఆర్‌ను ఈనెల 6 లేదా 7వ తేదీన దాఖలు చేయాలని భావిస్తోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులపై ఆరా తీశారు. ఇందుకు స్పందించిన అధికారులు మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీలు ఏ విధంగా మిగిలాయనే దానిపై లెక్కలు సక్రమంగా లేవని, పోలవరం ప్రాజెక్టు వల్ల దక్కిన 45 టీఎంసీలపై ఉమ్మడి ఏపీకే అధికారాలు ఉన్నాయని, ట్రైబ్యునల్ తేల్చేదాకా ఈ నీటిపై ఏ రాష్ట్రానికి అధికారాలు రావని సీడబ్ల్యూసీ డీపీఆర్‌ను వెనక్కి పంపిందని తెలిపారు. సీడబ్ల్యూసీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీల నీటిపొదుపుపై శాస్త్రీయంగా లెక్కలు తీశామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును ఏపీ అవసరాల కోసం కడుతున్నందున.. సాగర్ ఎగువన తెలంగాణ మాత్రమే ఉందని, ఈ లెక్కన 45 టీఎంసీలపై పూర్తి అధికారం తెలంగాణకే ఉందని అధికారులు వెల్లడించారు. దాంతో 90 టీఎంసీలతో డీపీఆర్‌ను దాఖలు చేసి, అనుమతులు సాధించాలని మంత్రి ఆదేశించారు.




## మనం చేయాలి మనమే చేయాలి

**అచ్చ తెలుగులో ప్రధాని 'అండ'**

**పలుమార్లు తెలుగులో మాట్లాడిన ప్రధాని**

**అమరావతి :** 'అందరికీ నమస్కారాలు' అని తెలుగులో మొదలుపెట్టి... ఆ తర్వాత ప్రసంగాన్ని హిందీలో కొనసాగించడం షరా మామూలే! కానీ... శుక్రవారం ప్రధాని మోదీ ఇందుకు భిన్నంగా వ్యవహరించారు. తెలుగులో మొదలుపెట్టి... మధ్యలోనూ పలుమార్లు తెలుగులో మాట్లాడారు. తెలుగు మాటలతోనే తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్రాభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలుగువారందరికీ అర్థమయ్యేలా... అచ్చ తెలుగులో చెప్పారు. ఇవీ ఆ వివరాలు... "తల్లి దుర్గా భవానీ కొలువైన ఈ పుణ్యభూమిపై మీ అందరినీ కలవడం నాకు ఆనందంగా ఉంది" అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "అమరావతి కేవలం ఒక నగరం కాదు... అమరావతి ఒక శక్తి. ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక ప్రదేశ్‌గా మార్చే శక్తి. ఆంధ్రప్రదేశ్‌ను అధునాత ప్రదేశ్‌గా మార్చే శక్తి"... అని తెలుగులో మరోమారు ఉద్ఘాటించారు. ఆ తర్వాత... నాడు ఎన్టీఆర్ అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ కోసం కలలుకన్నారని తెలిపారు. నేడు ఆంధ్రప్రదేశ్‌ను, అమరావతిని 'వికసిత్ భారత్'కు గ్రోత్ ఇంజిన్‌లా మార్చాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. "చంద్రబాబు గారు, బ్రదర్ పవన్ కల్యాణ్ ఇది మనము చేయాలి. ఇది మనమే చేయాలి"... అని తెలుగులో. నొక్కి వక్కాణించారు. చివర్లో... ధన్యవాదాలు, భారత్ మాతాకీ జై, వందే మాతరం... నినాదాలతో ప్రసంగాన్ని ముగించారు.

## పత్రాలను పరిశీలించాకే నిర్ణయం తీసుకోండి

**పాక్‌లో పుట్టి శ్రీనగర్‌లో స్థిరపడ్డ కుటుంబానికి సుప్రీం ఊరట**

**న్యూఢిల్లీ, మే 2:** భారత్‌ను వీడాల్సిన ఓ పాకిస్థానీ కుటుంబానికి సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. బెంగళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న అహ్మద్ తారిక్ భట్, ఆయన కుటుంబ సభ్యులు ఆరుగురిని దేశం విడిచి వెళ్లాలని అధికారులు ఆదేశించారు. భట్ బెంగళూరులో ఉంటుండగా.. ఆయన కుటుంబం జమ్మూకశ్మీరులోని శ్రీనగర్‌లో ఉంటోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం పాకిస్థానీల వీసాలు రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో శ్రీనగర్‌కు చెందిన భట్ కుటుంబం కూడా పాకిస్థాన్ వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో భట్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్‌కే సింగ్ ధర్మాసనం శుక్రవారం వాదనలు విన్నది. తమవద్ద భారత ప్రభుత్వం ఇచ్చిన ఆధార్, పాన్, ఓటర్ ఐడీతో పాటు పాస్‌పోర్టు ఉన్నాయని భట్ సుప్రీంకోర్టుకు తెలిపారు. స్పందించిన ధర్మాసనం.. "ఈ కుటుంబాన్ని పాక్ పంపించే అంశంలో అధికారులు నిర్ణయం తీసుకునే ముందు వారు చూపుతున్న పత్రాలను తనిఖీ చేయాలి" అని ఆదేశించింది. అధికారుల నిర్ణయంతో సంతృప్తి చెందకపోతే పిటిషనర్లు జమ్మూకశ్మీర్ హైకోర్టును ఆశ్రయించవచ్చని సూచించింది.



# వడగళ్ల వర్షం విరుచుకుపడి పంటలు నాశనం

## రైతుల కన్నీరు ఆరాలంటే తక్షణ పరిహారం ఇవ్వాలి - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

అకాల వర్షం పంటలకు గట్టి ఎదురుదెబ్బ,ఇటీవల జిన్నారం, గుమ్మడిదల మండలలోని పలు ప్రాంతాల్లో జరిగిన వడగళ్ల వర్షంతో రైతులు తీవ్రమైన నష్టాలను ఎదుర్కొన్నారు. అకస్మాత్తుగా భారీ వర్షాలు పడటం వల్ల పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. ముఖ్యంగా వరి, కూరగాయల పంటలకు భారీ నష్టం జరిగింది. ఎంతో శ్రమించి పండించిన పంటలు చేతికి వచ్చే సమయానికి ఈ విపత్తు రైతులను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేసింది.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వడగళ్ల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల నష్టాలను సర్వే చేయించి, తక్షణ నష్టపరిహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టాలతో తీవ్ర మనోవేదనకు గురవుతున్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి తలెత్తకముందే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆపదల సమయంలో వేగవంతమైన సహాయం అవసరమని గోవర్ధన్ రెడ్డి అన్నారు. వ్యవసాయం మీద ఆధారపడే రైతన్నలను కాపాడాలంటే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో స్పందించాలి. నష్టపోయిన రైతులకు పంటల నష్టం ప్రకారం పరిహారం



అందించాల్సి ఉందని, అందుకు వెంటనే ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆకులసత్యనారాయణ,సూర్యనారాయణ, ఆంజనేయులుయాదవ్, ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఏ.కృష్ణ యాదవ్, ఆకుల బాబు, వినోద్ పాల్గొన్నారు.

# జోర్ధర్‌గా కొనసాగిన శ్రీ నిమిషాంభ దేవి పూజలు, అన్న దానం



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**
**బాల్కొండ మే 2 :**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో 523 సంవత్సర కాల క్రితం కొలువై ఉన్న శ్రీ నిమిషా%శీ%భ ఆలయంలో వైశాఖ మాసం మే 2 తేదీ మొదటి శుక్రవారం శ్రీ నిమిషా%శీ%భ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారికి అభిషేకం, మహిళా మణులచే ఒడి బియ్యాలు జరిగాయని ఆలయ పూజారి బి. కృష్ణ రావు జోషి తెలిపారు.పూజాల అనంతరం మే నెలమొదటి శుక్రవారం లొ భాగంగా టోకెన్ నుం (57) ఆర్మూర్ కు చెందిన చ్యవన మహర్షి గోత్రం, నాంపల్లి నర్సయ్య - గంగమని. నాంపల్లి విజయ్ కుమార్,మౌనిక, కుమారులు శివాన్. నిహాల్. సుహాస్ కుమార్.అన్నదానం చేసారని ఆలయ సేవకులు బి.ఆర్.నర్సింగ్ రావు తెలియ జేశారు.భక్తులు నిర్మల్,జగిత్యాల, నిజామాబాద్,అదిలాబాద్, నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొననున్నారు. అతి పురాతన ఆలయంలో 2018 ఏప్రిల్ నుండి ప్రతినెల మొదటి శుక్రవారం అన్న దానం జరుగుతూ ఉండటం విశేషం.అలాగే జూన్ నెల నుండీ అన్నదానానికి ఖాళీలు ఉన్నాయని అన్నదానం చేసే వారు వెంటనే టోకెన్ నుంబర్ తీసుకొని పేర్లు మీ కుటుంబం గ్రూప్ ఫోటో పంపాలని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు.

### ఆలయానికి విరాళం

నిజనమాబాద్ జిల్లా అల్లకొండ (బాల్కొండ) లో 523 సంవత్సరాలనుండి నుండీ కొలువై ఉన్న శ్రీ నింశాంబ దేవి ఆలయానికి రూ,6500/- లతో ఆలయం వెనుక భాగంలో నిర్మిత మైన గెస్ట్ రూమ్ పై వాటర్ ట్యాంక్ ను హైదరాబాదులోని సైనిక్పురి లో నివసిస్తున్న మైత్రి మహా మణి గోత్రానికి చెందిన శ్రీమతి %ఠ% శ్రీ ధనాలకోటి జ్యోతి,భూపతి వర్మ, కూతుర్లు మరియు అల్లుళ్ళు పి.స్వప్న మనోజ్ వర్మ, వి. సౌమ్య వినేంద్ర వర్మ, వై ప్రవంతి



వై.అరుణ్ కుమార్. కుటుంబం వారు బహుకరించారు. పై కుటుంబానికి శ్రీ నింశాంబా దేవి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ కోరారు.

**ఆలయ అభివృద్ధి నిర్మాణాలకు ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి**

బాల్కొండ లో శ్రీ నిమిషంబ దేవి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ప్రత్యేక చొరవతో కేవలం “నకాష్” సంఘం నిర్మాణం పూర్తి అయింది,భక్తుల సౌకర్యార్యర్త%శీ% రూ,, 2/- వడ్డీకి 40,000/- అప్పుతో టాయిలెట్ బాత్ రూమ్ నిర్మాణం జరుగిందని ఇందులో వాటర్ ట్యా %శీ%క్,పి. వి. సి పైప్స్ విద్యుత్ వేయించడం జరిగిందని ఆలయానికి తెచ్చిన 40 వేల అప్పులో ఎవరైనా భక్తులు డబ్బు రూపంలో చందాలు ఇస్తే చేసిన అప్పు తీర్చడం జరుగుతుందని, బాత్ రూము కోసం వేసిన పైపులకు గాను రూ 3,500/- 1500 ల సిమెంట్ ఇటుకలకు రూ 3,000/- కలర్స్, మిస్త్రీ కూలి కోసం ఆర్థిక సహాయం చేస్తే దాతల పేర్లు శాశ్వతంగా శిల ఫలకంలో వేయబడు తుందని వివరించారు. విరాళాల కోసం బి.ఆర్.నర్సింగ్ రావు 9666759297 నంబర్ లో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశరు.

# కాశ్మీర్లోని పహల్గావ్ ఉగ్ర దాడికి నిరసనగా ఆల్విన్ కాలనీ ముస్లిం సోదరుల ర్యాలీ




తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో ముస్లిం సోదరులు శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించారు.శుక్రవారం నమాజ్ ( ప్రార్థన) అనంతరం, ఎల్లమ్మ బండ చౌరస్తా లోని మిసైల్ మెన్ ఏ పి జె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాలను పట్టుకుని పాకిస్తాన్ ముర్దాబాద్, పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హిందూస్తాన్ జిందాబాద్ అని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడుతామని మతంపై ద్వేషం నింపుకొని దాడులు చేయడం దారుణం అన్నారు. పాకిస్తాన్ చేయించినటువంటి హేయమైన చర్యకు పాకిస్తాన్ కి తగిన బుద్ధి చెప్పాలని దానికి ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని తెలిపారు. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని ఈ దాడులకు బాధ్యులైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్‌లో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు, యువకులు,మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు చేయూత ఇస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్యే కృష్ణారావు



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి ,బాలానగర్ మండలానికి సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్దిదారులకు చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. ఇందులో బాలానగర్ మండలానికి సంబంధించి 145 మంది లబ్దిదారులకు మరియు కూకట్పల్లి మండలానికి సంబంధించి 80 మంది లబ్దిదారులకు మొత్తం 225 మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడబిడ్డ పెళ్లయితే వారి ఇబ్బందులు తెలుసుకొని వారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో మొదట యాభై ఒక్కవేలను ఇచ్చేవారని తర్వాత 71 వేలుగా చేసి మళ్లీ ఆయన ఒక లక్షా నూట పదహారు రూపాయలు దేశంలో ఎక్కడా లేనివిధంగా అందించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తులం బంగారం ఇస్తామన్నారని ఇప్పటికీ అది నోచుకోలేదని లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని అన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్ ,పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, ఎం ఆర్ ఓ లు శ్రీనివాస్ ,స్వామి, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారతావనిలో కుల గణన నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ



సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కామారెడ్డి డిక్లరేషన్ అనుగునంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించాం తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8 న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపడంతో తెలంగాణ బీసీ మంత్రులు, నేతలతో కలిసి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి ధన్యవాదాలు తెల్పడం జరిగిందిహాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కులగణన క్రెడిట్ రాహుల్ గాంధీ గారిదే కేంద్రం జనగణన తో పాటు కులగణన నిర్ణయం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వ విజయం తెలంగాణ మోడల్ ను కేంద్రంలోని బీజేపీ అనిఅసరిస్తోంది కుల గణన పై కేంద్రం నిర్ణయం తో రాహుల్ ఆశయం నెరవేరింది రాహుల్ గాంధీ ఆశయం మేరకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల బృందం కుల గణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించింది..

## ఏఎస్ రాజు నగర్ లో రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మర్ క్యాంప్...

**ప్రారంభించిన బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఏ.ఎస్ .రాజు నగర్ వెల్ఫేర్ కమ్యూనిటీ హాల్లో ఏకే స్టెమ్ నిర్వాహకులు సందీప్ చాంద్, ట్రైనర్ ఇషాంత్, స్పోర్టింగ్ మెంబర్స్ వసంత్, శ్రీనాథ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ .రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, స్టానికులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన బిజెపి నేత కుటుంబాన్ని పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న తుది శ్వాస విడిచారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మృతి చెందిన రాజ్ కుమార్ స్వగృహానికి విచ్చేసి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి తదుపరి కార్యక్రమాల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. అందరిని తన చిరునవ్వుతో పలకరించే రాజ్ కుమార్ ముక్కు సూటిగా మాట్లాడుతూ ఈరోజు మన మధ్య లేడు అనే విషయం చాలా బాధ కలిగిస్తుందని ఈ విషయాన్ని నమ్మలేకపోతున్నాను అని చింతిస్తూ అధైర్య పడవద్దు అని కుటుంబానికి అండగా నేనున్నానని రాజేశ్వరరావు భరోసా ఇచ్చారు.

## వరంగల్ భద్రకాళి ఆలయంలో పూజలు చేసిన బండి రమేష్ దంపతులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**




ప్రతి సంవత్సరం కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో వరంగల్ లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దంపతులు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# చేసే దానాలు చరిత్రలో నిలిచిపోవాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చేసే దానాలు చరిత్రలో చిరకాలం నిలిచిపోయేలా ఉండాలని, అవి పదిమందికి పది తరాలపాటు ఉపయోగపడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణాన్ని దాతల సహకారంతో నిర్మిస్తున్న సందర్భంగా రవి ఫ్రూట్స్ అధినేత రవికుమార్ అగర్వాల్ కేదార్నాథ్ అగర్వాల్ అదేవిధంగా రాజేందర్ కుమార్ అగర్వాల్ కలిసి 11 లక్షల రూపాయల విరాళాన్ని కళాశాల నిర్మాణం కోసం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం 11 లక్షల చెక్కును వారు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించి ఈ ప్రాంత రుణం తీర్చుకోవాలని చేస్తున్న కృషికి దాతలు ఈ విషయం తెలుసుకొని విద్య సాయం కోసం ముందుకు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు. మనం పోయిన మనం చేసిన పనులు చిరకాలం గుర్తుండిపోయేలా ఉండాలన్నారు. ప్రపంచంలో సామాజిక సేవ తత్పరతకు మించిన సంతృప్తి మరొకటి ఉండదని డబ్బులు అందరు సంపాదిస్తారని అయితే వాటిని ప్రజాప్రయోజనార్థం ఖర్చు చేయడం అనేది గొప్ప విషయమని గొప్ప మనసు ఉండాలని కోరారు. దాతల సహకారంతో పెద్ద ఎత్తున నిర్మిస్తున్న కళాశాల భవన నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారవేత్తలు రవి ఫ్రూట్స్ అధినేతలు రవికుమార్ అగర్వాల్ కేదార్నాథ్ అగర్వాల్ రాజేందర్ కుమార్ అగర్వాల్ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ గొప్ప పనికి తమ వంతు సహకారం అందించే విధంగా తాము ముందుకు వచ్చినట్టు తెలిపారు. రవి ఫ్రూట్స్ సంస్థ నుండి తాము 11 లక్షల రూపాయలు కళాశాల నిర్మాణం కోసం ఒక మంచి కార్యక్రమం కోసం ఇస్తుండడం గొప్పగా ఉందని ఇది ఎంతో సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషిని వారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే శంకర్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పదిమంది ప్రజలకు ఉపయోగపడేలా కార్యక్రమాలు చేపట్టాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అభినందించారు. అనంతరం దాతలను ఎమ్మెల్యే శంకర్ తదితరులు సన్మానించారు..

## కూకట్పల్లిలో కిల్ బట్లర్ బేక్ బ్యాటర్ బేకరీ ప్రారంభం

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి, వెంకట్రావునగర్ లో శ్వేతాసుధీర్ వెలుగోటి ఏర్పాటు చేసిన కిల్ బట్లర్ బేక్ బ్యాటర్ బేకరీని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధి చెందవచ్చని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్స్ ని ప్రవేశపెట్టిందని దానిని సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఈ బేకరీని ఏర్పాటు చేసిన శ్వేతాసుధీర్ వెలుగోటి ని అభినందించారు.

## డాకన్నగారి ప్రభాకర్‌కు సన్మానం

**జూనియర్ సివిల్ జడ్జిగా మధులిక తేజ తండ్రికి అభినందనలు.**



మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ బాయ్, నాయకులు బస్వం అప్ప, ఎండి ఇబ్రహీం షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖులు, కీర్తిశేషులు మాజీ కౌన్సిలర్ డాకన్నగారి సుధాకర్ తమ్ముడు ప్రముఖ వ్యాపారవేత్త మాజీ షాద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ డాకన్నగారి ప్రభాకర్ రెండవ కూతురు మధులిక తేజ జూనియర్ సివిల్ జడ్జిగా మొదటిసారి పరీక్షలో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు, సమాజంలో గుర్తింపు, గౌరవం, తెచ్చినందుకు తండ్రిగారైన డాకన్న గారి ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించిన షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గనూరి బస్వం ఎండి ఇబ్రహీం అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు..

## గిరిజనుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యానించిన విజయ్ దేవరకొండ

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆకాష్ నాయక్ డిమాండ్**

**"వెంటనే అరెస్ట్ చేయాలి" - గిరిజన యువ నాయకుడు**



తెలుగు సినీ నటుడు విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని గిరిజన యువ నాయకుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. హీరో సూర్య నటించిన రెట్రో సినిమా ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన విజయ్ దేవరకొండ, గిరిజనుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆయన ఆరోపించారు.ఆ కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ,"500 సంవత్సరాల క్రితం వారు బుద్ధిలేకుండా, మినిమం కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారు" అని వ్యాఖ్యానించినట్లు పేర్కొన్నారు. ఈ మాటలు గిరిజనుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆకాష్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు."ఇది ఖచ్చితంగా వివక్షత,అహంకారానికి నిదర్శనం" అని ఆకాష్ నాయక్ మండిపడ్డారు.విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు చట్టరీత్యా శిక్షార్హమని, ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు."విజయ్ మాఫీ చెబితే సరిపోదు %-% న్యాయపరంగా ఎదుర్కోనాలి"ఈ విషయంలో మౌనం వహించే బదులు, వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజనులపై చెడ్డచెప్పే ప్రతి ఒక్కరినీ చట్టం ఎదుట నిలబెట్టి, న్యాయం చేయాలని కోరారు.

## షాద్ నగర్ కోర్టులో "అఘోరీ" శ్రీనివాస్..!

**మరో 14 రోజులు రిమాండ్‌ను పొడిగించిన న్యాయమూర్తి**



మహిళా సినీ నిర్మాతను మోసగించిన కేసులో అఘోరీని మోకిల పోలీసులు అరెస్టు ఇటీవల అరెస్టు చేసి జైలుకు తరలించిన విషయం విధితమే. అయితే 14 రోజుల రిమాండ్ ముగిసిపోవడంతో మరోసారి మోకిలా పోలీసులు అఘోరిని చేవెళ్ల కోర్టుకు తీసుకువచ్చారు. చేవెళ్ల కోర్టు ఇన్చార్జి కొత్త రవి షాద్ నగర్ కోర్టులో నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో పోలీసులు ఇంచార్జ్ న్యాయమూర్తి కొత్త రవి విధులు నిర్వహిస్తున్న షాద్ నగర్ కోర్టుకు తీసుకువచ్చారు. ఇక్కడ పోలీసులు అఘోరిని కోర్టులో ప్రవేశపెట్టడంతో న్యాయమూర్తి కొత్త రవి అఘోరికి రిమాండ్ విధిస్తూ మరో 14 రోజులు పొడిగించారు. దీంతో అఘోరిని చంచల్గూడా జైలుకు పోలీసులు తరలించారు. షాద్ నగర్ కోర్టుకు అఘోరిని తీసుకువస్తున్నారని తెలియడంతో మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకున్నారు. ఆమెతో మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ పోలీసులు అనుమతించలేదు. రిమాండ్ పొడిగించగానే ఆమెను ప్రత్యేక వాహనంలో చంచల్గూడా జైలుకు తరలించారు. ఇటీవల అఘోరీ కారులో హరిద్వార్ వెళ్తుండగా పోలీసులు ఉత్తరప్రదేశ్‌లో అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అఘోరీని ఏసీపీ రమణగౌడ్ ఆధ్వర్యంలో రెండు గంటలపాటు విచారించాక చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరుచగా, న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించడంతో సంగారెడ్డి జిల్లా కంది సబ్‌జైలుకు తరలించారు. అంతకు ముందు అఘోరీని ఏ బ్యారక్‌లో ఉంచాలో తేల్చుకోలేక కంది జైలు అధికారులు తలలు పట్టుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం తిరిగి జైలుకు పంపించారు. ప్రస్తుతం మరో 14 రోజులు షాద్ నగర్ కోర్టు రిమాండ్ పొడిగించడంతో చంచల్ గూడ జైలుకు తరలించారు..

## ఘనంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జికి ఆహ్వానం



షాద్ నగర్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జడ్జి కోత్త రవిని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు నర్వ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందించి ఈ సందర్భంగా, పుష్ప గుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ స్వాతి రెడ్డి హాజరయ్యారు. జూనియర్ కోర్టు సివిల్ జడ్జి కొత్త రవికి కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని వారుకుడా చిన్న చిన్న సమస్యలు ఉన్న సర్ది జెప్పాలని, సీనియర్, జూనియర్ న్యాయవాదులందరికి మార్గ దర్శకులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు కోర్ట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేణుగోపాల్ నర్వ, వైస్ ప్రెసిడెంట్ చిపిరి చంద్ర శేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అంతరం నర్సింలు, లైబ్రేరియన్ సెక్రటరీ బొమ్మగాల రమేష్, కోశాధికారి లింగం గౌడ్, లేడీస్ సెక్రటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రహీమ్ ఉద్దీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్ బీరమోని జగన్ మోహన్ రెడ్డి, కంచి రాజగోపాల్, ఎజిపి అంజయ్య యాదవ్, చెంది మహేందర్ రెడ్డి, కేవీడీ చారీ, అంజయ్య, మోహన్ రావు, శ్రీనివాస్ యాదవ్ గారు,చెట్ల శంకర్, కోర్రే శంకరయ్య, అంజనేయులు గౌడ్, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు..

# నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం..!

**ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇస్తాం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**హుటాహుటిన వడగండ్లకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**ఫరూక్ నగర్ మండలంలో దెబ్బతిన్న పంటల సందర్శన**

**నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే శంకర్ ఆదేశాలు**

**చిల్కమర్రిలో రైతులు బరిగేల యాదయ్య, వెంకట్ రెడ్డిలను పరామర్శించిన ఎమ్మెల్యే**



అకాల వర్షంతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి ఫరూక్ నగర్ మండలంలోని అనేక గ్రామాల్లో వరి పంటలు దెబ్బతిన్నాయి. ఈ సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన శుక్రవారం ఉదయమే నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఫరూఖ్ నగర్ మండలం చిల్కమరి గ్రామంలో గత రాత్రి వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చిలకమర్రిలో రైతులు బడికెల యాదయ్య, వెంకట్ రెడ్డి, చిలకమర్రి రవీందర్ రెడ్డిలను తదితరులను కలిసి పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం, ఏఈ నిశాంత్ కుమార్ తదితరులను ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం వడగండ్ల వాన వలన రైతులు నష్టపోయి బాధపడుతున్నారని, నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలు నష్టపోవడం జరిగిందని ఇలాంటి సమయంలో రైతాంగాన్ని మానవత దృక్పథం కోణంలో ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,నేతలు అగ్గనూర్ బస్వ%శీ% ,రాజేందర్ రెడ్డి,ఇబ్రహీం,శ్రీశైలం గౌడ్, రాయికల్ శ్రీనివాస్, నవీన్,అందే మోహన్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి, నర్సింమా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్,అనిల్,తదితరులు పాల్గొన్నారు..

# పంచాయతీ కార్యాలయానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలి

## కొండా కౌశిక్ బీఎస్పీ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు



**చర్ల, మే 02**

చర్ల మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని రెవిన్యూ అధికారులను బీఎస్పీ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ డిమాండ్ చేశారు. ఆ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉన్నాకూడా పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కనీసం పంచాయతీ కార్యాలయానికి ప్రభుత్వ భూమిని కాటాయించలేని అసమర్థులుగా ప్రజల ముందు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి ఉన్నదని తక్షణమే ప్రజల అవసరాల రిత్యా పరిపాలన అవసరాల రిత్యా ఆ ప్రభుత్వ భూమిని గుర్తించి పంచాయతీ కార్యాలయానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొత్తపల్లి పంచాయతీ ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని బహుజన సమాజ్ పార్టీకి ఆ పంచాయతీలో అధికారం ఇస్తే ఖచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పని చేస్తుందని పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి బిఎస్పి కృషి చేస్తుందని అన్నారు. బహుజన జాతులైన ఎస్సీ, ఎస్టీ బీసీలు ఐక్యం కావాలని తద్వారా బహుజన రాజ్యాధికారం తెలుసుకోవాలని అందుకోసమని బీఎస్పీని ప్రజలు ఆదరించాలని పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

# జనగణన కులగణన వల్ల అన్ని రకాల సామజికవర్గాలకు న్యాయం జరుగుతుంది

**నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు**

**ముఖ్య అతిథిగా బోమ్మగాని సతీష్ ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు**

**ఎల్కతుర్తి, మే 02**

శుక్రవారం నాడు ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశములో జనాభా లెక్కలు తేల్చడంతో పాటు కులగణన కూడా చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పై దేశములోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్ని కులాలకు సంక్షేమ అభివృధి జరుగుతుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2011 పూర్తి స్థాయి జనభా లెక్కింపు జరిగింది దాని తరువాతా 2021 లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ కారణంగా వాయిదా పడటముతో జనాభా లెక్కలు తేల్చడం ఆలస్యమైంది.కులగణనా 1931 బ్రిటిష్ పాలనలో జరిగింది. ఇప్పటి వరకు మళ్ళీ కులగణన ప్రస్తావన లేదు. 60 ఏళ్ళు పాలించినా కాంగ్రెస్ పాలకులు ఎందుకు కులగణనా చేయలేదని ప్రశ్నించారు.ఇవాల మేము కులగణనా చేసిన చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కారు చేసిన కులగణన ఎందుకు బహిర్గతం చెయ్యట్లేదని ప్రశ్నించారు.తెలంగాణా రాష్టంలో కేవలం బీసీలు 52% జనాభా కలిగి ఉన్న ఇక్కడి ప్రభుత్వం 42% రిజర్వేషన్ పెట్టీ అందులో ముస్లింముఖ్య అతిథిగా కొమ్మగాని సతీష్ ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కులాలను కలపడం వల్ల తెలంగాణలోని బిసి లు నేరుగా నష్టపోతున్నారు. కొన్ని రాష్ట్రాల్లో వారి సొంత ప్రయోజనాలకోసం



ఇష్టానుసారంగా కులగణన చేపట్టారు.కేంద్ర ప్రభుత్వం జనగణన తో పాటు కులగణనా నిర్వహించి అన్నికులలకు సామాజిక న్యాయం చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముష్క వెంకటేష్ ,ఆడపు శ్రీ వర్ధన్, చిదురాల వెంకటేష్,పెరుగు మధు,అల్లి కుమార్ , చదిరం రాకేష్ ,కోడెం రమేష్,అంబిరి శ్రీనివాస్, సుకనే సుధాకర్, తిప్ప రాజకుమార్,పల్లవేన విజయ్ , సూర్యనారాయణ , ముప్పు రమేష్, శుభవర్ధన్,దాసరి తేజ,మంతుర్తి తిరుపతి, ఎల్కతుర్తి తాజా మాజీ సర్పంచ్ కోమ్మిడి నిరంజన్ రెడ్డి, శ్యామల సురేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

# లొంగిపోయిన 2500ల మావోయిస్టులకు పదికోట్లు విడుదల

**చర్ల, మే 02**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి శుక్రవారం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) యొక్క మొదటి విడత మొత్తాన్ని లొంగిపోయిన 2500 మంది నక్సలైట్లు కు నక్సల్ హింసతో ప్రభావితమైన కుటుంబాల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. మంత్రిత్వ శాఖలో వర్చువల్గా నిర్వహించిన ఒక కార్యక్రమంలో, ఆయన మొత్తం రూ. గృహ నిర్మాణానికి మొదటి విడతగా రూ.10 కోట్ల చొప్పున లబ్ధిదారుల ఖాతాలకు రూ.10 కోట్లు జమ చేస్తారు. ఒక్కో కుటుంబానికి 40,000 రూపాయలు. ఛత్తీస్గఢ్ ప్రత్యేక అభ్యర్థన మేరకు, కేంద్ర ప్రభుత్వం రాష్టంలోని లొంగిపోయిన నక్సలైట్లు,నక్సల్ హింసతో ప్రభావితమైన కుటుంబాలకు 15 వేల ఇళ్లను ఆమోదించింది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి విజయ్ శర్మ కూడా హాజరయ్యారు. వివిధ జిల్లాల నుండి మంత్రిత్వ శాఖకు వర్చువల్గా అనుసంధానించబడిన పెద్ద సంఖ్యలో లబ్ధిదారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి సాయి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభ్యర్థన



చేసిందని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్హత ప్రమాణాలను అందుకోలేకపోయిన లొంగిపోయిన నక్సలైట్లు మరియు నక్సల్ హింస బాధిత కుటుంబాల కోసం 15 వేల ఇళ్లను ఆమోదించిందని అన్నారు. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారు మా అభ్యర్థనను సున్నితత్వం, గంభీరతతో అంగీకరించారని మరియు అణగారిన కుటుంబాలకు గృహనిర్మాణ ఏర్పాట్లు కూడా చేశారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకె ఇందిరమ్మ ఇండ్లు

# పేద ప్రజలకు అన్యాయం

**బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు ఎనగందుల శ్రవణ్ కుమార్**



**చిగురుమామిడి, మే 02**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో శుక్రవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో చోటు లభించని ప్రజలతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేసిన బిఎస్పి మండల పార్టీ అధ్యక్షుడు ఎనగందల శ్రవణ్ కుమార్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుంది.ఇది ప్రజాపాలన కాదు, చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలలో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో చోటు లభించింది.అలాగే నిరుపేదలకు చెందాల్సినటువంటి ఇందిరమ్మ ఇండ్లు భూస్వాములకు, ఆర్థికంగా ఉన్నవారికి మాత్రమే ఇండ్ల జాబితాలో పేర్లు ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో అధికారుల పాత్ర శూన్యం.ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిటీ మెంబర్ గా ఉండి పార్టీ కార్యకర్తల పేర్లు మాత్రమే పరిగణలోకి తీసుకొని ఎన్నుకోవడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై పెట్టలేదు జాబితాలో చోటు లభించిందో లేదో జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో తెలియక ప్రజలు తీవ్ర గందరగోళానికి గురికావాల్సి వస్తుంది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి ని లబ్ధిదారుల జాబితా వివరాలు అడగ్గా దాటవేసే ధోరణి తో ఉన్నారు. అలాగే వివిధ గ్రామాలలో జాబితాలో పేరు రావడానికి ముడుపులు కూడా ముట్టాయని గుసగుసలు, ఇప్పటికైనా అధికారులచే రీ సర్వే నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కాకుండా కేవలం అధికారుల చేత ఎంపిక ప్రక్రియ చేపట్టాలని లేదంటే పేద ప్రజల పక్షాన బీఎస్పీ పార్టీ తరపున ఉద్యమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల శ్రీనివాస్, వంతడుపుల రాజ కొమురయ్య, కక్కర్ల రాజయ్య, వంతడుపుల శ్రీనివాస్, జేరిపోతుల శ్రీనివాస్, వంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం బాటలో విద్యుత్ శాఖ అధికారులు

**రైతు సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం**



**చిగురుమామిడి, మే 02**

చిగురుమామిడి మండలంలో రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు బుధవారం రోజున విద్యుత్ అధికారులు ముది మాణిక్యం గ్రామంలో పొలంబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఉపేందర్, ఏ ఈ ప్రకాశం తో పాటు క్షేత్రస్థాయి అధికారులు పాల్గొని వ్యవసాయ క్షేత్రాలలో జరుగుతున్న విద్యుత్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను తెలుసుకుని, తక్షణ పరిష్కారం మార్గాలు తెలియజేశారు. వ్యవసాయ మోటార్ల వద్ద కెపాసిటర్లు వాడటం వల్ల వచ్చే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతులందరూ తప్పనిసరిగా కెపాసిటర్లను బిగించుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, విద్యుత్ పొదుపు లబ్ధి పొందాలని సూచించారు. మండలంలోని పీచుపల్లి గ్రామంలో గతంలో విద్యుత్ కెపాసిటర్ల బిగింపు ఉపయోగాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హన్మకొండ, మే 02**



ఈ నెల 4వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు వున్నాయి. ఇందులో వరంగల్, హన్మకొండ కలుపుకొని 11, జనగాం 2 వున్నాయి. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 5,260 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు, ఇందులో వరంగల్, హన్మకొండ పరిధిలో 4680 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుందంగా, జనగామ జిల్లాలో 580 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఊరేగింపులు, ర్యాలీ లు, ధర్నాలు, గుంపులు తిరగడం నిషేధిచబడ్డాయని, పరీక్ష పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు

# పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలి

**శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు**

**ఎల్కతుర్తి, మే 02**



శుక్రవారం నాడు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శివాలయంలో పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరుతూ మహిళ కాంగ్రెస్ నాయకురాలు గొడిశాల సంధ్య ఆధ్వర్యంలో మహిళ కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు జరిపి శివునికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అయిన పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశారని, మంచి మనసున్న నాయకుడు, నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చడంలో ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటారని అన్నారు. కావున పార్టీ తగిన గుర్తింపుని ఇచ్చి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొడిశాల సంధ్య, గొడిశాల భారతి, గొడిశాల వజ్రమ్మ, పాలకుర్తి రాజేశ్వరి, చందుపట్ల రుక్మిణి, అపర్ణ, విజయ, లక్ష్మి, పావని, రజిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన తుమ్మనపల్లి యువతి బత్తుల మానస

**మానసకు అభినందనల వెల్లువ**

**నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి జడ్జిగా ఎంపికైన మానస**

**హుజురాబాద్, మే 02**



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన యువతి బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. బత్తుల నర్మద స్వర్గీయ మల్లేశం ల కుమార్తె మానస ఎలుకతుర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ హుజరాబాద్ లోని మాతృశ్రీ జూనియర్ కళాశాలలో, డిగ్రీ హుజురాబాద్ జాగృతి డిగ్రీ కళాశాలలో, పీజీ సోషియాలజీ హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో, ఎల్.ఎల్.బిని కాకతీయ యూనివర్సిటీ లా కళాశాలలో పూర్తిచేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన మానస ఇటీవలే రాత పరీక్షను రాసి జూనియర్ సివిల్ జడ్జి పోస్టుకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో మొత్తం 43 మంది అభ్యర్థులు జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపిక కాగా మనస పదమూడో ర్యాంకు సాధించింది. స్థానికంగా సామాజిక కార్యకర్తగా పనిచే స్తున్న మనోజ్ కు మానస మేనకోడలు అవుతుంది. నిరుపేదంతో పోరాడి కష్టపడి చదివి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై లక్ష్యాన్ని సాధించిన మానసను గ్రామస్తులు, విద్యావంతులు, ప్రముఖులు అభినందిస్తున్నారు.

### మత్స్యకారులకు భారంగా

# మారిన చేపల వేట

ఆంధ్రప్రదేశ్‌లో వేలాది కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి



జీవిస్తున్నాయి. చేపల వేటనే నమ్ముకుని వారు బతుకుతున్నారు. అయితే, మారిన పరిస్థితులలో వారికి బతుకు భారమవుతోంది. సముద్రంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తగ్గుతున్న ధరలు, పెరుగుతున్న దళారుల ప్రమేయం, వేట ఖర్చులు వారి భవిష్యత్‌ని ఆందోళనలోకి నెట్టి వేస్తున్నాయి. వేట సాగకపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పటం లేదు. ప్రభుత్వం ఇస్తున్న డీజిల్ ధరలో రాయితీని పెంచడంతోపాటు, సబ్సిడీపై ఇస్తున్న డీజిల్‌ను పెంచాలని మత్స్యకారులు కోరుతున్నారు. కోస్తా తీర ప్రాంతం వ్యాప్తంగా మూడున్నర లక్షల కుటుంబాలు నివసిస్తుండగా, చేపల వేట ద్వారా సుమారు 66 వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. 600 వరకూ మెకనైజ్డ్, మూడు వేలకుపైగా మోటరైజ్డ్ బోట్లపై మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్నారు. సముద్రంలో ఎటువంటి ఆటంకాలూ లేనప్పుడు వేటకు వెళ్లి వీరంతా కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏవైనా ప్రతికూల పరిస్థితులు ఉంటే పస్తులు తప్పవు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వాయుగుండాలు, తుపానులు వచ్చినప్పుడు రోజుల తరబడి వేటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. కొన్ని సందర్భాల్లో నెలంతా ఖాళీగానే ఉంటున్నామని, అయినా తమను ఎవరూ ఆదుకోవట్లేదని మత్స్యకారులు వాపోతున్నారు. లీటర్ డీజిల్ ధర రూ.50 ఉన్నప్పుడు ప్రభుత్వం సబ్సిడీపై అందించేది. ప్రస్తుతం డీజిల్ లీటరు రూ.100కి పెరిగినా అప్పటి సబ్సిడీ రూ.9 మాత్రమే నేటికీ అందిస్తోంది. కనీసం రూ.30 అయినా ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మత్స్య సంపద అంతగా లభ్యం కానీ పరిస్థితుల్లో సముద్రంలో సుదూర ప్రాంతం వేటకు వెళ్లాల్సి వస్తోంది. నెలకు నాలుగుసార్లు వేటకు వెళితే మోటరైజ్డ్ బోట్లకు దాదాపు రెండు వేల లీటర్లు డీజిల్ వినియోగం అవుతోంది. ప్రభుత్వం 300 లీటర్లను మాత్రమే సబ్సిడీపై అందిస్తోంది. కనీసం మిగతా 2లో 1,500 లీటర్లయినా సబ్సిడీపై ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మెకనైజ్డ్ బోట్లకు ఇస్తోన్న మూడు వేల లీటర్ల డీజిల్ సబ్సిడీని ఐదు వేల లీటర్లకు పెంచాలని కోరుతున్నారు. గతం కంటే చేపల వేట తగ్గుతూ వస్తోందని మత్స్యకారులు చెబుతున్నారు. రూరల్ తీర ప్రాంతాల్లో హెచరీలతోపాటు రొయ్యల చెరువులు, ప్రాసెసింగ్ యూనిట్లు విపరీతంగా పెరిగాయి. వాటి వ్యర్థాలను సముద్రంలోకి నేరుగా వదిలేస్తున్నారు. దీంతో, మత్స్య సంపదకు తీవ్రంగా నష్టం జరుగుతోందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. దీంతో, మత్స్యకారులకు వేట సరిగా సాగడం లేదు. ఇంధనం, ఐస్‌తో పాటు ఇతర ఖర్చులు రెట్టింపయ్యాయి. చాలా దూరం వేటకు వెళ్లాల్సి వస్తుండడంతో డీజిల్ వినియోగం బాగా పెరిగిపోయింది. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రతికూల పరిస్థితుల్లో వేట చేయలేక అవస్థలు పడుతున్నామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడీని పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా

# ప్రాంతీయపార్టీలు

**న్యూఢిల్లీ:** ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కలో÷-పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ఈ క్రమంలో మరోమారు ఇడి ఆయనను విచారణల పేరుతో పిలుస్తూనే ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు.

# కేంద్ర ప్రభుత్వము తక్షణమే ఆపరేషన్ కగారును ఆపివేయాలి

**ఇన్ ఫార్మర్ల పేరుతో గిరిజనులను చంపడం నక్సలైట్లు మానివేయాలి**

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన ప్రజా సంఘాల నాయకులు**



**ఎల్కతుర్తి, మే 02**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మండల స్థానిక తహసీల్దార్ జగత్ సింగ్ కు ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్లతో చర్చలు జరిపే విషయంపై ప్రయత్నించాలని వినతి పత్రం అందజేశారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రం హొం మంత్రి అమిత్ షా 2026 లోపే దేశాన్ని నక్సల్స్ ముక్త్ భారత్ గా మార్చి వేస్తామని దండకారణ్యం పై ఆపరేషన్ కగారును ప్రవేశపెట్టిన సంవత్సరంలోపే సుమారు 500 మంది గిరిజనులను ప్రాణాలు కోల్పోయారు. 1000 మంది గిరిజనులు అరెస్ట్ అయ్యారు. గత 40 ఏళ్ల లో నక్సల్స్, పోలీసుల ఘర్షణలో అనేకమంది నక్సల్స్,పోలీసులు, అమాయక గిరిజనులు చనిపోయారు. భద్రత బలగాలు దండకారణ్యంలో నక్సలైట్లను సమూలంగా నిర్మూలిస్తామనె పేరుతో అనేకమంది గిరిజనులను హతమారుస్తు న్నారు. పోలీసుల భయంతో వందలాది గ్రామాలు ఖాళీ అయిపోయాయి. నక్సలైట్ సమస్య సామాజిక ఆర్థిక రాజకీయ సమస్య కాని కేంద్రము చతిస్గడ్ రాష్ట్రము మిలటరీ పరంగా సమస్యను పరిష్కరించాలని చూస్తున్నారు. రోగం ఒక కాడ ఉంటే మందు ఒక కాడ రాసినట్టు సమస్య పరిష్కారం కాదు. మావోయిస్టు పార్టీ ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధం అని ప్రకటించింది. కానీ ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపడం లేదు. కేంద్ర ప్రభుత్వము తక్షణమే ఆపరేషన్ కగారును ఆపివేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉటుకూరి రాములు, సహాయ కార్యదర్శి శనిగరపు రాజుకుమార్, వేముల కృష్ణకర్, రేణి కుంట్ల సాంబయ్య, తండ మొండయ్య, కామెర లక్ష్మణ్, బేర్కారి తులసి రామ్, గడ్డం రఘు, కుక్కమూడి రాజేష్, ఎర్ర ప్రకాష్, సుర సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి అధ్యయనంతోనే భూ సమస్యలకు చెక్ !



రోగం ఏమిటో తెలిస్తే...మందు వేయడం సులభం. అందుకే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మెల్లగా సమస్యలను గుర్తించి..పరిష్కరించే ప్రయత్నాలను మొదలు పెట్టింది. ధరణిలో భూ సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేసింది. ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా... ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పేరుతో భూముల రిజిస్ట్రేషన్ల లో జరిగిన అవక తవకలను కూడా ప్రభుత్వం వెలికితీయనుంది. అయితే ఇందులో పట్టా బూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములను కూడా గుర్తించాల్సి ఉంది. అలాగే బక్కరైతుల భూములను బలవంతంగా లక్కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను కూడా కమిటీ గుర్తించాలి. ఇందు కోసం కొత్తగా ఏర్పడ్డ కమిటీ గ్రామాల వారీగా వివరాలు నమోదు చేయాలి. అన్యాయం అయిందన్న వారు దరఖాస్తులు చేసుకునే వెసులబాటు ఉండాలి. ధరణిలో ఎక్కినంత మాత్రాన తమకు ధోకా లేదన్న భావన లేకుండా చేయాలి. ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో ముందుగా ధరణిలో సమస్యలను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పేరుకు పోయన భూ సమస్యలకు కారణమైన పోర్టల్‌లో మార్పులు చేర్పులు చేస్తే తప్ప పరిష్కారం సాధ్యంకాదని, రెవెన్యూ అకారులు కూడా ప్రభుత్వానికి ఇప్పటికే సూచించారు. పోర్టల్‌లో సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నాయని నివేదించారు. దీంతో ధరణి పోర్టల్‌లో సమస్యలను తొలగించి సరికొత్తగా రూపొందించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం ఓ మంచి అడుగుగా భావించాలి. చిత్తశుద్ధితో సమస్యలను అధ్యయనం చేసి పరిషఫ్కరించే దిశగా అడుగులు వేయాలి. క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలి. ఈ దిశగా ఐదుగురు సభ్యుల కమిటీ పనిచేయగలగాలి. సమాచారం తెప్పించు కుంటే.. అధ్యయనం చేయడం సులువు కాగలదు. కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది కనుక సమగ్ర అధ్యయనంతో ముందుకు సాగాలి. ధరణిపై వేసిన కమిటీలో కన్వీనర్‌తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్... నవీన్ మిత్తల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రైతుల సమస్యలపై పట్టున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా పని చేసిన రేమండ్ పీటర్‌ను ఈ కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించింది. భూ చట్టాల నిపుణుడు, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం అనుబంధ ఆచార్యుడు సునీల్, రెవెన్యూ చట్టాలపై అవగాహన ఉన్న రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్‌ను కూడా ఈ కమిటీలో నియమించారు. ఈ కమిటీ... ధరణి పోర్టల్లోని సమస్యలను గుర్తించి.. వారికి పరిష్కారాలను కనుగొని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంది. వీలైనంత త్వరగా ఈ నివేదిక ఇవ్వాలని.. కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని భూ సమస్యలకు పరిష్కారం చూపేలా ఈ కమిటీ పనిచేయనుందని పేర్కొన్న దరిమిలా సమస్యలపై ఫిర్యాదులను కూడా స్వీకరించాలి. ఏ భూములు ఎలా అక్రమాలకు గురయ్యాయో సమాచారం కూడా తెప్పించుకోవాలి. అలాగే గత బిఆర్ఎస్ పెద్దలు అక్రమంగా ఆక్రమించుకున్న భూములపైనా విచారణ జరగాలి. చెరువుల శిఖాలను ఆక్రమించుకుని బహుళ అంతస్థులు కట్టుకున్న వారి చిట్టాలను కూడా తీయాలి. ప్రధానంగా హైదరాబాద్ లాంటి నగరంలో చెరువులు మాయం అయ్యాయి. చెరువు శిఖాలను మాయం చేశారు. ఇవన్నీ కూడా బయటపడాలి. అప్పుడే ధరణి సంస్కరణలకు అర్థం ఉంటుంది. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు దోచుకుందని కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది. అధికారంలోకి వస్తే... ధరణిని బంగాళాఖాతం వేస్తామని పదేపదే ప్రకటించింది. ధరణి పోర్టల్లో భూముల ఖాతాలు ఉన్న వారికే పట్టా పాసు పుస్తకాల జారీ చేస్తున్నారు. ధరణి వెలుపల 18 లక్షల మంది వరకు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ధరణి పోర్టల్‌తో లక్షల్లో పెండింగ్ సమస్యలు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీటన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేసి పోర్టల్‌ను పునర్నిర్మించే బాధ్యతను కమిటీకి అప్పగించింది. కొత్త సమస్యలు తలెత్తకుండా... ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుకోవడంలో ఈ కమిటీ సమగ్రంగా పనిచేయాలి. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చినా... భూముల సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకే భూమాత పోర్టల్ తీసుకురావడానికి ముందే... ఉన్న సమస్యలకు పరిష్కరించి.. అవి మళ్లీ తలెత్తకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పట్టా భూములతో పాటు అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరించ గలిగేలా చూడాలి. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ జిల్లాల్లో పర్యటించి.. భూ సమస్యలపై అధ్యయనం చేయాలి. కమిటీకి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని ప్రభుత్వం సూచించింది. భూ సమస్యల మూలాలను కనుగొని... వాటి పరిష్కారాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇకపోతే ప్రధానంగా దేవాదాయ, వక్ఫ్ భూములను కాజేశారు. ఇటీవలి భూసమగ్ర సర్వేలా జిల్లాల వారీగా దేవాదాయ భూమల గుర్తింపు స్వాధీనంపై తెలంగాణ దేవాదాయ శాఖ ప్రకటన చేయలేకపోయింది. ఏ గ్రామంలో ఎంత భూమి ఉందో గుర్తించిన దాఖలాలు లేవు. ఆయా గ్రామాల్లో కోట్ల విలువైన భూములు ఉన్నా వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదో చెప్పడం లేదు. అలాగే అర్చక సంఘాలు, బ్రాహ్మణ సంఘాలు కూడా క్షేత్రస్థాయి వివరాలను ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదు. ఆలయ భూములు అన్యాక్రాంతం అయినా,ఆలయాల్లో ధూపదీప నైవేద్యం కరువైనా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు కూడా దేవాదాయ భూముల గురించి తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. జిల్లా ఎండోమెంట్ అధికారులు కూడా ఇలాంటి వాటి జోలికి వెళ్లడం లేదు. అసిస్టెంట్ కమిషనర్లు ఉత్సవ విగ్రహాల్లో ఆలయ భూముల అన్యాక్రాంతాన్ని పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల విలువైన భూములను కాపాడే క్రమంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వెనక..కబ్జాల మోసం దాగివుంది. పదేళ్ల కెసిఆర్ పాలనలో కనీసం ఒక్క ఎకరా కూడా స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవు. గ్రామాల్లో మాన్యాలను మింగేసిన ఘనుల భరతం పట్టాలి. గుళ్ల పేరుతో ఉన్న ఆస్తులను కొందరు అక్రమార్కులు కబ్జా చేసుకున్నారు. ధరణిలో తమపేరుతో ఎక్కించే సుకున్నారు. ఇలా వేల ఎకరాల వరకు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి విలువ ఇప్పుడు వేలకోట్లల్లో ఉంటుందని అంచనా. కనీసం ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి కౌలు చెల్లించే విధంగా వేలం కూడా నిర్వహించలేని దుస్థితి నెలకొంది. ఇలాంటి భూములను కూడా గుర్తించి స్వాధీనం చేసుకుని కబ్జాచెరకు విముక్తి కలిగించాలి.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**- ( ఏఐఎస్ఎఫ్ ) అఖిల భారత విద్యార్థి సమైక్య - రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**

**- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి - ఆదివాసీల జీవించే స్వేచ్ఛను కాపాడాలి**



షాద్నగర్ :
ఆపరే షన్ కగార్ పేరుతో కేంద్రప్రభుత్వ బలగాలు మావోయిస్టులపై హత్యాకాండ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆపరేషన్ కగారు వెంటనే నిలిపివే యాలని ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్ గఢ్ చుట్టుపక్కల ప్రాంతాల్లో బలగాలను మోహరించి మావోయిస్టు పార్టీని అంతం చేయాలని కేంద్రం ప్రకటించిందని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చివరి మావోయిస్టును చంపేదాకా వదిలిపెట్టబోమని మాట్లాడటం అప్రజాస్వామికమని ఆయన అన్నారు. సైన్యం తమ సొంత ఆస్తిగా కేంద్ర హోం శాఖ మంత్రి మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. మావోయిస్టు పార్టీ ప్రతినిధులు శాంతి చర్చలకు పిలవాలని కోరుతుంటే, వారిని గౌరవించి పిలువకుండా తుదిముట్టించే దాకా వదలబోమనటం దుర్మార్గమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ అడవుల్లోని ఆదివాసీలను నిర్మూలించే పద్ధతిని మోడీ సర్కారు కొనసాగిస్తున్నదన్నారు. సాయుధలైన మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య జరుగుతున్న యుద్ధంలా అదిలేదనీ, బలగాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడవుల నుంచి వెళ్లగొట్టేలా ఉందన్నారు. అక్కడ మానవ, ఆదివాసీ, గిరిజన హక్కులను హరణ జరుగుతున్నదని, ఛత్తీస్ గఢ్ అటవీ ప్రాంతంలోని విలువైన స్వదేశీ ఖనిజ సంపదను, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర దాని వెనుక ఉన్నదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని, ఇప్పటికే శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో ఆ మేరకు స్పందించాలని ఆయన కోరారు. లేనిపక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డికి జిల్లా వైసిపి సంఘీభావం

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణ పై చర్చ**



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):**
అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం దోమాడలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పై కూటమి మూకలు దాడికి పాల్పడడానికి యత్నించిన సందర్భంగా డాక్టర్ సూర్య నారాయణరెడ్డికి సంఘీభావం తెలపడంతో పాటు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ నాయకత్వంలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ తానేటి వనిత, రాష్ట్ర పార్టీ యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, కొవ్వూరు నియోజకవర్గం వైకాపా ఇంఛార్జ్ తలారి వెంకట్రావు తదితర జిల్లా పార్టీ నాయకులు శుక్రవారం అనపర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వేణు విలేకరులతో మాట్లాడుతూ రాజానగరం మండలంలో ఐదు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి తాను ఆక్రైన్ చేయించుకున్నట్టు దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గారు తీవ్రంగా స్పందించారు. నాపై చేసిన ఆరోపణ నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని, నిరూపించకపోతే మీ పదవికి రాజీనామా చేస్తారా అంటూ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కి చెల్లుబోయిన వేణు సవాల్ విసిరారు. కలెక్టర్ కి అనపర్తి ఎమ్మెల్యే ఫిర్యాదు చేస్తాననడం కాదని అవసరమైతే కలెక్టర్ వద్దకు ఇద్దరం వెళ్దాం అంటూ వేణు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిపై యత్నించిన దాడి ఘటనపై సీనియర్ నాయకులు శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అనపర్తి వస్తానని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపిస్తానని పేర్కొన్నట్లు జిల్లా అధ్యక్షులు వేణు తెలిపారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారని ఈ విషయంపై రాష్ట్ర నాయకత్వం తగు విధమైన కార్యాచరణతో ముందుకు రావడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు వేణు ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త వెనక ఒక బలమైన శక్తి జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్న విషయాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో రంగంపేట జడ్పీటీసీ సభ్యులు లంక చంద్రన్న, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి తాడి సూరారెడ్డి, బిక్కవోలు మండల పార్టీ కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డి, నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కొండేటి భీమేశ్వర స్వామి, పందలపాక గ్రామ కమిటీ కన్వీనర్ సత్తి హరి ప్రసాదరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లభశెట్టి సతీష్ తదితర్లు పాల్గొన్నారు.

# ప్లాట్ ఇప్పిస్తానన్నారు ... నగదు దోచేశారు

**పథకం ప్రకారం దోపిడీ చేసిన నిందితులను పట్టుకున్న షాద్నగర్ పోలీసులు**

**వివరాలు వెల్లడించిన పట్టణ విజయకుమార్**




ప్లాట్ ఇప్పిస్తానని పిలిపించి పథకం ప్రకారం అతని వద్ద ఉన్న డబ్బులను బెదిరించి దోచుకున్న సంఘటనలో నిందితులను షాద్నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పట్టణ సీఐ విజయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ లో నివాసముండే రొయ్యల మల్లేశ్ కు ఏప్రిల్ 27 న చింతోజు శ్రీధర్ కాల్ చేసి షాద్ నగర్ లో ని విట్యాల గ్రామ శివారు లో సువర్ణ కుటీర్ వెంచర్ లో ఒక ప్లాట్ అమ్మకానికి ఉంది అని చెపాడు. అదే రోజు మల్లేష్ అతని స్నేహితులను తీసుకొని తన కారు లో రూ. 5 లక్షల 60 వేలను ప్లాట్ అడ్వాన్స్ కోసం పెట్టుకొని హైద్రాబాద్ నుండి షాద్ నగర్ వచ్చి శ్రీధర్ అనే వ్యక్తికి సమాచారం ఇచారు. శ్రీధర్ అనే వ్యక్తి తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు బైక్ మీద వచ్చి వారిని అనుకరించమనీ చెప్పి విట్యాల గ్రామ శివారు సువర్ణ కుటీర్ వెంచర్ లోకి వెళ్ళగానే బైక్ మీద వచిన్న ముగ్గురు వ్యక్తులు మ కారు కు పెద్ద రాళ్ళు అడ్డము పెట్టి కారు యొక్క అద్దాలు రాళ్ళతో పగులగొట్టారు. కారు లో ఉన్న 5,60000 ల నగదును తీసుకొని కార్ లో ఉన్న వ్యక్తులను గాయపరిచి, చేతులతో కొట్టి ఎవరికైనా చెప్తే చంపుతాము అని బెదిరించి అక్కడి నుండి పారిపోయారు. ఈ మేరకు ఏప్రిల్ 29 న బాధితుడు షాద్నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు లో బాగంగా మే 1న సిసిఎస్ శంషాబాద్ షాద్ నగర్ పోలీసు టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా కేసును ఛేదించి నిందితులు అయిన చింతోజు శ్రీధర్ , ఎన్ శ్రీధర్ లను అరెస్టు చేసి విచారించగా నిందితులు వాళ్ళు ముందుగా అనుకున్న దాని ప్రకారం చింతోజు శ్రీధర్ యొక్క స్నేహితుడు ఐనా మల్లెశ ను ఏదో రకంగా మోసం చేసి అతడి వద్ద నుండి డబ్బులు గుంజుకొని వెళ్లిపోవాలి అని అనుకున్నారు. నిందితులు ఐనా శ్రీధర్, అతని స్నేహితులు ఫిర్యాది దగ్గరి నుండి అతనిని చంపుతామని బెదిరించి ఫిర్యాది దగ్గర ఉన్న సొమ్మును తీసుకుని పారిపోయినాము ఒప్పుకునారు. నిందితుల వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు షాద్ నగర్ కేసు కు సంబంధించిన రూ. 2,70000 స్వాధీనపర్చుకొని నిందితులను అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్కు తరలించారు. కేసు చేదనలో శంషాబాద్ డీసీపీ రాజేశ్, అడిషనల్ డిసిపి రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ఎల్ సి నాయక్, ఏసిపి శేషంక్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పవన్ , సిసిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్ బాబు, సిసిఎస్ స్టాఫ్ మరియు షాద్ నగర్ ఏ సి పి రంగస్వామి పర్యవేక్షణలో, కె విజయ్ కుమార్, ఇన్ స్పెక్టర్, ఆధ్వర్యంలో కేసు విచారణాధికారి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్రైమ్ డిఎడిఎస్ఐ శివారెడ్డి, క్రైమ్ టీం సిబ్బంది మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు, రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్రపోషించారని వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందనీ తెలిపారు.




# షాద్ నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లిశంకర్**



షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డు హాజీపల్లి రోడ్డులో 10లక్షల మున్సిపల్ సాధారణ నిధులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను, 22 వార్డులో 10లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన్న షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, సరితా యాదగిరి యాదవ్, 9 వార్డు ఇంచార్జి మాధువలు యాదవ్, నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం, శ్రీశైలం గౌడ్, అందే మోహన్ ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, సుదర్శన్, మల్లేష్,, సందీప్ గౌడ్, మన్నే రవి, వాసు, రాజేష్ గౌడ్, ప్రదీప్, సుధాకర్ రెడ్డి, శ్రీధర్, అర్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ దేవరకొండ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**విజయ్ దేవరకొండ గిరిజనులను టెర్రరిస్టులతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**మూడవత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్**



ఈ దేశానికి మూలపురుషులు ఆదివాసులు అలాంటి వారి పైన సినిమా హీరో విజయ దేవరకొండ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది. ఇటీవల ఓ సినిమా ప్రమోషన్ లో భాగంగా విజయ దేవరకొండ మాట్లాడుతూ పహల్గావ్ (జాము కశ్మీర్)లో టెర్రరిస్టులు కాల్పులు జరపడంపై స్పందించారు అంతవరకు బాగానే ఉన్నది, కానీ 500 సంవత్సరాల క్రితం ఆదివాసులు గిరిజనులు ఈ విధంగానే కొట్టుకునేవారని ఈ విధంగానే దాడులు చేసేవారని వాక్యానించారు వారికి చదువు రాదని చదువు లేదని హీనమైన మాటలతో వారి పైన నిందలు వేశారు వారినీ అవమాన పరిచారు కావున తక్షణమే విజయ్ దేవరకొండ పై సుమోటోగా పోలీసులు కేసు నమోదు చేయాలని, ఎస్సీ ఎస్టీ కమిషన్ కేసు నమోదు చేసి విచారణ జరిపించాలని, వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది.

# దేశంలో కులగణన చారిత్రాత్మక నిర్ణయం

**మాధవరం కాంతారావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ప్రధాని మోదీ నాయక త్వంలో రాజకీయ వ్యవహా రాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కలలో కులగణన చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు పేర్కొన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనాలు కలగబోతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. దేశాన్ని 48 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదని 2011లో జరిగే జనగణనలో కులగణన చేపట్టాలని 2010లోనే నాడు బీజేపీ తరపున సుష్మా స్వరాజ్ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖరీ?లకు లేఖ రాసారని గుర్తు చేశారు. ఇక 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు వెచ్చించి నిర్వహించిన జనాభా లెక్కల సర్వే వివరాలను ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాలు కులగణన పేరుతో వారికి అనుకూలంగా సర్వేలు చేపట్టి ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించారని ఈ తరుణంలో ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సామరస్యతను దృష్టిలో ఉంచుకుని, 94 ఏళ్ల తర్వాత జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న చారిత్రక నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీకి ఈ సందర్భంగా కాంతారావు ధన్యవాదాలు తెలిపారు. శేర్లింగంపల్లి అసెంబ్లీ ఓబిసి కన్వీనర్ శేషయ్య ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాధవరం కాంతారావు, కేశవరావు, అల్లూరి రామరాజు, సుధా, సిహెచ్ వి చారి, వీరయ్య, సైదులు, వెలగ శ్రీనివాస్, అరుణ్ కుమార్ వేణుగోపాల్, సునీల్ రెడ్డి, సీతారామరాజు, కృష్ణంరాజు, కోటేశ్వరరావు, అంబాదాసు, లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వర రావు, బాలాజీ కృష్ణ, కరుణాకరు, బాబు, నర్సింగ్ రాజ్, సిద్ధి నర్సింగ్, ప్రసాద్, గోపాల్, భరత్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హయాంలో నిరుద్యోగ భారతం.!

## - ఉద్యోగా,ఉపాధి రంగాలపై వేటు - స్వయం సమృద్ధికి అవకాశాలు మృగ్యం


**న్యూఢిల్లీ:** గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తుడుము కోవడం బిజెపికి అలవాటుగా మారింది. సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఎందుకంటే విలువలు కలిగిన నేతలను పార్టీలో దూరంగా పెట్టారు. కనీసం వారికి మర్యాద ఇచ్చి మాట్లాడే స్థితిలో కూడా లేరు. అందుకే పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవంల ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ ప్రజల ఉసురు పోసు కుంటున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు.

రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడం తప్ప మరేమీ లేదు. పెద్దనోట్ల రద్దు నిర్ణయం లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపు తున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీస్తుందన్నది చాలామంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారను కోవడం అవివేకం. నల్లధనాన్ని తవ్వితీయడమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. గత 45 ఏళ్ళ కాలంలో ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ ఓ క్రూరమైన జోక్‌గా మిగిలిపోయిందని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉంది.

# కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా

## - హిందుత్వకు అనుకూలమన్న భరోసా - రాహుల్,ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి





**న్యూఢిల్లీ:** త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అనుకూలవాదిగా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధికశాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సాను కూలంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్ హిందుత్వవాది అనిపించుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఆలయాలకు వెళ్లడం, పూజలు చేయడం పెద్దపెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివన్నీ అన్నా చెల్లెళ్లు చేస్తున్నారు. ఇటీవల ఫలితాలను బేరీజు వేసుకున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్రస్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. హిందుత్వ ఓట్లు నిజంగానే గంపగుత్తగా బిజెపికి పడివుంటే ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది కాదు. కానీ ముస్లిం సంతుష్టీకరణపై మాత్రం హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ హయాంలో అనేక సందర్భాల్లో ముస్లింల కోసం గీతదాటింది. ఎన్నికల సంవత్సరం ప్రారంభం కావడంతో నేపథ్యంలో బిజెపిని మించి హిందుత్వాన్ని ప్రదర్శించాలని కాంగ్రెస్‌లోని ఓ వర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే రాహుల్‌ను మోడీని మించిన హిందుత్వవాదిగా తయారు చేయాలని చూస్తున్నారు. ఇదిసానుకూల ఫలితం ఇస్తుందా లేదా అన్నది చూడాలి. నిజానికి దేశానికి ఇప్పుడు ఏం కావాలి... మనం ఏం తప్పులు చేశాం... ఏం చేయలేకపోయాం... గతంలో పదేళ్ల ప్రజలు అధికారం కట్టబెడితే ఎందుకు దేశాన్ని సక్రమంగా పాలించలేక పోయాం అన్న ఆత్మపరిశీలనతో ముందుకు వెళితే తప్ప కాంగ్రెస్ మనుగడ సాధించడం కష్టం. కేవలం గుళ్లూగోపురాలు తిరిగితే ప్రజలు ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు. అలా అనుకుంటే దివంగత పివి నరసింహారావు హయాంలో అయోధ్యలో వివాదాస్పద మసీదు కూల్చివేత తరవాత కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది. హిందువులు ఈ విషయంలో పివిని ఆదర్శంగా తీసుకుని, హిందువులకు అతనే ప్రతినిధి అని అనుకుని ఉంటే భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించే వారు. కానీ అలా జరగలేదు. దేశంలో బీజేపీ క్రమక్రమంగా ఎదుగుతున్న వైనాన్ని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గమనించినందువల్లనే బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ఉదాసీనతతో వ్యవహరించారని, ఆయన వల్లే మైనారిటీలు దూరం అయ్యారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆనాడు భావించింది. అందుకే తరవాత పివిని దూరం పెడుతూ వచ్చారు. అర్జున్ సింగ్ వంటి నేతలు పి.వి. నరసింహారావు అనుసరించిన హిందూత్వ విధానాలపై లేఖాస్త్రాలు సంధించి ఇరుకున పెడుతూ ఉండేవారు. మాధవరావు సింధియా, చిదంబరం తదితర నేతలు పివిని తక్కువ చేసి చూశారు. పి.వి. హయాంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్న గాడ్గిల్ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణించిపోవడానికి కారణం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నాలు చేయడమేనని చెప్పేవారు. సోనియా హాయంలో రెండు పర్యాయాలు అధికారం అనుభవించాక ఇంతగా దిగజారి పోవడం ఇదే ప్రథమం. అందుకే కొందరు రాహుల్‌ను హిందూ ప్రతినిధిగా ప్రజలు గుర్తించేలా చేయాలని తపాత్రయపడుతున్నట్లుగా ఉంది. సోనియా స్వతహాగా క్రిష్టియన్ కావడం, విదేశీ వనిత కావడం వల్ల ఇంతకాలం ఆమె హిందుత్వను అంగీకరించి ఉండకపోయి ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది.. ఏం చేయలేక పోయాం అన్న సిద్దాంతాన్ని పక్కన పెట్టి ముందుకు వెళ్లడం అన్నది సైద్దాంతిక దిగజారుడు తనంగానే చూడాలి. 2014లో నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ ప్రభంజనం వీచిన తర్వాత నుంచీ కాంగ్రెస్‌లో ఈ మేరకు అంతర్మథనం ప్రారంభమైనట్లు సంకేతాలు కనపడుతున్నాయి. అప్పటివరకూ మైనారిటీల మద్దతు పొందేందుకు ఎటువంటి చర్యకైనా పూనుకునే దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతల వల్ల తమకు నష్టమే కాని లాభం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావించే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల మేనిఫెస్టో కూడా ఆకర్శణీయంగా తయారు చేశారు.

# మతి భ్రమించిన మాటలు !





కెసిఆర్‌తో పాటు ఆయన అనుయాయులు, అనుచరులు కూడా శాపనార్థాలకు అలవాటు పడ్డారు. గత పదేళ్లుగా రాజ్యం అనుభవించిన వారు ఇప్పుడు తట్టుకోలేక పోతున్నారు. అధికారం పోయిందన్న బాధలో ఏదేదో మాట్లాడుతున్నారు. అందుకే తెలంగాణ అంతా ఆగం అయిపోయిందన్న రీతిలో గగ్గోలు పెడుతున్నారు. ఎపిలో జగన్ కూడా నేను లేకుంటే ఇక అంతే సంగతులని చెబుతున్నారు. అంటే వీరు మేము లేకుంటే రాష్ట్రాలు అతలాకుతలం అవుతాయని, అభివృద్ధి ఆగిపోతుందని భావిస్తున్నారు. తెలంగాణలో పదేళ్లుగా సాగు,తాగునీటికి ఢోకా లేకుండా చేశామని కెసిఆర్ అంటున్నారు. మరి ఈ మూడు నెలల్లోనే ఆ నీరంతా ఎక్కడికి పోయిందో కెసిఆర్ చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపైనా, అఆర్థిక దుస్థితిపైనా నోరు విప్పడం లేదు. రైతుబంధు పేరుతో జరిగిన అక్రమాలపై నోరు మెదపని కెసిఆర్ రేవంత్‌పై దుమ్మెత్తి పోస్తున్నారు. లిల్లీపుట్ ప్రభుత్వం అంటూ విమర్శలు చేస్తున్నారు. తన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ఎత్తుగడలో భాగంగా విమర్శలకు పదను పెట్టారని భావించాలి. ఎందుకంటే ప్రాజెక్టులు కట్టి ఉంటే నీళ్లు ఏమయ్యాయి. మిషన్ భగీరథ సక్రమంగా ఉంటే ఎందుకు ఈ మూడు నెలల్లోనే పథకం నీరుగారి పోయింది. అంటే పథకం పేరుతో చేసిన ప్రచారం అంతా ఉత్తిదే అని అర్థం చేసుకోవాలి. ఇంతకాలం అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారని అనుకోవాలి. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై రెండు మూడు రోజులలో టీవీలలో కూర్చుని మొత్తం చెబుతానని కెసిఆర్ మీడియాతో చెప్పారు. కానీ ప్రకటనలు చేసి..రోజులుగా గడిచిపోతున్నా..ఆయన టీవీల ముందుకు రాలేకపోయారు. లిక్కర్ కేసులో చివరికి కుమార్తె అరెస్టు గరించి కూడా ఒక్క మాట మాట్లాడటం లేదు. కవితను ఈడీ జైలుకు పంపి నెల రోజుల అయింది. ఈ లోపు సీబీఐ కూడా అరెస్టు చూపించింది. అయినా ఎన్నికల బహిరంగసభల్లో కేసీఆర్ రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటున్నారు తప్ప నిజాలు వెల్లడించడం లేదు. రాజకీయ వ్యాఖ్యలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రేవంత్ బీజేపీలో చేరబోతున్నారని ఓ రాయి విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చాక అనేక విషయాలపై ఆరోపణలు వచ్చాయి. అన్నింటికి మించి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దద్దరిల్లుతోంది. ఇలా కేసీఆర్ ఇంకా అనేక కీలక విషయాలపై స్పందించడం లేదు. కూతురు కవిత అరెస్టుపై ఇంతవరకు స్పందించలేదు. తన కూతురు అరెస్టు అక్రమమని కాని సక్రమమని కాని కేసీయార్ ఇంతవరకు మాట్లాడకపోవటమే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూతురును ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ, సీబీఐలు అరెస్టులు చేసినా సైలెంట్ గా ఉన్నారు. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారిస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటికే సుమారు పదిమంది పోలీసు అధికారులను అరెస్టుచేశారు. వీరంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రత్యర్థుల ఫోన్లను ఎలా ట్యాపింగ్ చేసింది పూసగుచ్చినట్లు చెప్పినట్లు మీడియా లో ప్రచారం జరుగుతోంది. అరెస్టయిన పోలీసు అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం ప్రభుత్వంలోని పెద్దతలకాయ ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ జరిగిందని వాంగ్మూలాలు ఇచ్చారని అంటున్నారు. ఇదే విషయమై మంత్రులు, అధికార కాంగ్రెస్ నేతలు, కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరు లంతా ట్యాపింగ్ కు బాధ్యులుగా కేసీయార్, కేటీయార్, హరీష్ రావులపైనే ఆరోపణలు చేస్తున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ కు బాధ్యత వహించాల్సింది కేసీయారే అని అందరికీ తెలుసు. పైగా తమ హయాంలో ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కేటీయారే అంగీకరించారు. కొడుకు ట్యాపింగ్ జరిగిందని అంగీకరించిన తర్వాత ట్యాపింగ్ జరగలేదని కేసీయార్ అనేందుకు లేకుండా పోయింది. ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని తప్పించుకునేందుకూ లేదు. ఇవన్నీ పక్కన పెట్టి కొత్తగా పల్లవి అందుకున్నారు. ఇప్పుడు కేటీఆర్ తో పాటు కేసీఆర్ కూడా.. రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి మీద ప్రజల్లో అపనమ్మకం కలిగించడమా లేక తమకు ఎన్నికల్లో లబ్ది చేకూరుతుందని అనుకుంటున్నారా అన్నది అర్థం కావడం లేదు. రాష్ట్రాన్ని కుదిపివేస్తున్న కీలక అంశాలపై స్పందిం చకుండా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారంటే.. బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేస్తారా అన్న ప్రశ్న కూడా సహజంగానే వస్తుంది. కేవలం రాజకీయ ప్రకటనలతో మభ్య పెట్టడం మానుకోవాలి. ఇప్పటికే ఎన్నికల నాటకంలో బిఆర్ఎస్ నేతలు భంగపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడంతోపాటు ప్రజల అభిమానాన్ని చూరగొన్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఇక అంతా బాగు చేశానని ప్రకటించిన సింగరేణి నిధులు కరిగిపోగా.. అప్పుల కోసం వేట మొదలుపెట్టింది. అప్పుల కోసం ఆర్థిక సంస్థల చుట్టూ తిరుగు తోంది. ప్రతి ఏటా భారీ లాభాలను ఆర్జిస్తున్నట్టు ప్రకటనలు చేస్తూనే అప్పుల కోసం అన్వేషించడం మేడిపండు చందంగా కనిపిస్తోంది. ఇచ్చిన హామీలను పక్కన పెట్టడం, ప్రజలను మభ్య పెట్టడం గత పదేళ్లలో కెసిఆర్ బాగా అలవాటు చేసుకున్నారు. ఉన్నది లేనట్లుగా ప్రచారంల చేయడంలో వీరు దిట్టలని తేలిపోయింది. నిజాం షుగర్స్ 9 ఏళ్లయినా తెరుచుకోలేదు. ఆజంజాహీ ముచ్చటేలేదు. ఆసియాలోనే అతి పెద్దదిగా గుర్తింపు పొందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడి కార్మికులు రోడ్డుపాలయ్యారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే మూతపడిన ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని 2014 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్‌లోని ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా ఇంతే. తెలంగాణలో మూతపడిన పరిశ్రమల ఊసెత్తని కేసీఆర్ పదేళ్లుగా ప్రజలను మోసం చేశారు. నిజంగానే కెసిఆర్‌కు చిత్తశుద్ది ఉంటే తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించే వారు. ఎన్నికల ముందు చేసే ప్రయత్నాలు ఎప్పటికైనా బెడిసి కొడతాయి. రాజకీయాలు చేయడం వేరు..ప్రజలకు సేవచేయడం వేరు..ప్రజలను నమ్మించి ఓట్లు కొనుగోలు చేయడం వేరు. ఈ ప్రక్రియలో ఎవరు ఎటువైపు అన్నది ప్రజలు గమనిస్తూనే ఉంటారు. అందువల్ల చిత్తశుద్దితో చేసే ప్రయత్నాలను మాత్రమే ప్రజలు స్వాగతిస్తారు. ఎందుకంటే ఇప్పుడు కెసిఆర్, బిఆర్ఎస్ నేతలు రేవంత్ ప్రభుత్వం విషయంలో చేస్తున్న ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు.

# రోజు రోజుకూ రాటు తేలుతున్న మాజీ ఎమ్మెల్యే సత్తి

## వైసిపి రాష్ట్ర యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజా




**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న ఒకో సంఘటనతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి రోజు రోజుకూ రాటు తేలుతున్నారని ఇక ఆయన్ని తట్టుకోవడం ఎమ్మెల్యే వల్ల కాదంటూ వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జక్కంపూడి రాజా అన్నారు.గాంధీలా సౌమ్యుడిగా ఉండే మాజీ ఎమ్మెల్యే సత్తి అల్లూరి సీతారామ రాజులా ఎమ్మెల్యే మారుస్తున్నారని చెప్పారు.ప్రజాస్వామ్యంలో రౌడీయిజం ఎల్లకాలం చెల్లదని రాజా హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పై దాడికి యత్నించిన ఘటన తేలికగా వదిలేది లేదని రాజా స్పష్టం చేశారు.ఇంకా మాజీ మంత్రి తానేటి వనిత, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట రావు ప్రసంగించారు.ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, అనపర్తి మండల వైసిపి కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, పార్టీ తూ.గో.జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళి,కొల్లాటి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల యాజమాన్యాలకు సమ్మె నోటీస్ అందజేత

**తెలుగు వెలుగు ప్రతినిధి అశ్వారావుపేట**



ఈనెల 20న కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ అసోసియేషన్ల జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపుపై సార్వత్రిక సమ్మె జయప్రదంకై సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం సమ్మె నోటీసులను పేపర్ బోర్డు, కెమిలాయిడ్స్, పామాయిల్ ఫ్యాక్టరీల పరిశ్రమల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది అని అన్నారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుందని కార్మికుల సమిష్టి భేరసారాల శక్తి నిర్వీర్యం అవుతుందని ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారని కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. ఈ సార్వత్రిక సమ్మెలో 20 రకాల ప్రధానమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆది శంకరాచార్య బోధనలు సమాజానికి ఎంతో అవసరం: రెడ్డి సురేష్ శర్మ

**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :**



మానవులు ధర్మాన్ని కర్తవ్యాలను విడనాడ రాదని ప్రబోధించిన,సనాతన ధర్మాన్ని కాపాడేందుకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కాలినడకన ధర్మ ప్రచారాన్ని చేపట్టిన మహా గురువు ఆదిశంకరాచార్యులు అని అనపర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ అన్నారు. శుక్రవారం జగద్గురు ఆది శంకరాచార్యులు జయంతి సందర్భంగా ఆదిశంకరుల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా సురేష్ శర్మ మాట్లాడుతూ సనాతన ధర్మ వైభవాన్ని పునరుద్ధరించడానికి ఆది శంకరాచార్య జన్మించారని ఆయన బోధనలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిహెచ్ఎల్ నారాయణరావు విజయలక్ష్మి దంపతులు (హైదరాబాద్), రెడ్డి రామ్మోహన్ రావు సర్వ లక్ష్మి దంపతులు, రెడ్డి సతీష్,నాగదేవర బాలాజీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాశీ యాత్రికులకు ఘన స్వాగతం

దక్షిణ రామేశ్వరం నుంచి కాశీకి వెళ్తున్న పాదయాత్రలకు ఘన స్వాగతం పలికారు. మార్చ్ 3న రామేశ్వరంలో ప్రారంభమైన పాదయాత్ర బుధవారం రాత్రి షాద్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంది. పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో వారికి భోజనాలు వడ్డించి విడదీని ఏర్పాటు చేశారు. 1983 నుంచి ప్రారంభమైన పాదయాత్ర ప్రతి ఏడు సంవత్సరాలకు ఒకసారి కాశీకి వెళ్తున్నామని పాదయాత్రకు నాయకత్వం వహిస్తున్న సోమసుందరం తెలిపారు. ప్రతిరోజు 24 కిలోమీటర్లు నడుస్తూ జూన్ 28న కాశీకి వెళ్తామని తెలిపారు. భక్తుల అందిస్తున్న సహాయ సహకారాలతో తమయ పాదయాత్ర సజావుగా సాగుతుందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిల రాజకీయం !



తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించడం అవసరం. ఇప్పుడున్న అంచనాల మేరకు ఒక్కసీటు కూడా రాదని అంటున్నారు. అయితే కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిస్తే తప్ప పార్టీ మనుగడ కష్టం. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. ఎంపిలుగా నిలబెడదామను కున్న వారు వెళ్లిపోయారు. చివరికి కష్టపడి అభ్యర్థులను వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా ఉంది. ఆ పార్టీ నుంచి టిక్కెట్ కోసం డిమాండ్ ఏర్పడింది. అధికార వైసిపికి కూడా టిక్కెట్ల డిమాండ్ ఉంది. అక్కడ వైసిపికి కూటమికి మధ్య పోటాపోటీ ఉంది. కానీ తెలంగాణలో అలా లేదు. పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు 15 సీట్లు లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్ లో పోటీ చేసేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్ల అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ అత్యధిక ఎంపి సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టారు. రైతులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. అందుకే కెసిఆర్ తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పటి కిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. అయినా పార్లమెంట్ ఎన్ని కల్లో కాంగ్రెస్, బీజేపీలతో పోటీగా బీఆర్ఎస్ గెలుపు కోసం తమ అస్త్ర శస్త్రాలు సిద్ధం చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితా లను బేరీజు వేసు కుని పార్లమెంట్ ఎన్ని కల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 10–12 స్థానాలు గెలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీకి మళ్లీ మోదీ క్రేజ్ గెలుపు గుర్రమని భావిస్తోంది. గులాబీ పార్టీ గెలుపునకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఈ మూడు పార్టీలు తమ తమ బలాబలాలను సమీకరించుకుని 17 ఎంపీ స్థానాల్లో మెజార్టీ స్థానాలు గెలవడానికి కృషి చేస్తున్నాయి. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. గెలుపు ధీమాదేనంటూనే.. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఈ ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలుతుందని ఓ పార్టీ అంటే, మరో పార్టీ ఈ ఎన్నికల తర్వాత కొన్ని పార్టీలు ఉనికి కోల్పోతాయని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా ఉత్తర, దక్షిణ తెలంగాణలో మెజార్టీ అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. ఈ లెక్కన దాదాపు 12 సీట్ల వరకు తాము గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలు, రాహుల్ గాంధీ పాదయాత్ర, బీజేపీ వ్యతిరేక గాలి తమకు కలిసి వస్తుందన్నది హస్తం పార్టీ అంచనా. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పాలనకు దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్ పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. బిజెపి కూడా కాంగ్రెస్ తమ ప్రధాన ప్రత్యర్థిగా చెబుతోంది. అందుకే ఈ రెండు పార్టీలు బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలకు పదును పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 4 స్థానాల్లో మాత్రమే కమలం పార్టీ విజయం సాధించింది. రామాలయ నిర్మాణం, మోదీ హవాతో ఈ దఫా దశ తిరిగి పది స్థానాలకుపైగా తెలంగాణలో దక్కించు కుంటామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే మాత్రమే బీజేపీ నుంచి గెలిచారు. కానీ 4 ఎంపీ స్థానాల్లో ఆదిలాబాద్,నిజామాబాద్, కరీంనగర్, సికింద్రాబాద్ లలో గెలిచి బీజేపీ సంచలనం సృష్టించింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరిగా 10 స్థానాల వరకు గెలుస్తామని కమలం నేతలు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. ఓటా ఓటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థానాల్లో గెలవకపోతే ప్రభుత్వ మనుగడ కష్టమేనని కమలం నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు కామెంట్స్ చేస్తున్నారు.

# అభివృద్ధి పేరుతో నయవంచన

**- ఉచిత రేషన్ ఇస్తూనే అభివృద్ధి జపం - పదేళ్లలో తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు**

**న్యూఢిల్లీ:** వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోదీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి.అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతు న్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజిస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాథం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు.

# సెటిలర్ల ఓట్ల పేరిట రాజకీయ వ్యాపారం !

ఎపి విడిపోయిన తరవాత తెలంగాణలో ఆంధ్రా సెటిలర్లు కొంత ఆందోళనకు గురైన విషయం వాస్తవం. మిగతా రాష్ట్రాల ప్రజల్లో ఇలాంటి భయాందోళన ఎప్పుడూ లేదు. కానీ తెలంగాణ ఉద్యమ సమయం నుంచే ఆంధ్రా సెటిలర్లలో ఓ రకమైన ఆందోళన కొనసాగుతూ వచ్చింది. అయితే తెలంగాణ విడివడ్డాక ఈ పదేళ్లలో వారు ఏనాడు కూడా తాము సెటిలర్లమనే భావన వ్యక్త పరచలేదు. ఇతర ప్రాంతాల వారు ఇక్కడ స్థిరపడ్డట్లుగానే వారూ స్థిరపడ్డారు. వారు తెలంగాణలో భాగమైపోయారు. ఎంతగా అంటే ఉమ్మడి ఎపి కన్నా.. విడివడ్డ తెలంగాణలోనే వారు సంతోషంగాను..భయరహితంగానూ ఉన్నారు. హైదరాబాద్ తమదే అన్నంత బంధంతో వారు పెనవేసుకుని పోయారు. ఈ క్రమంలో ఇప్పుడు సెటిలర్లు అన్న పదానికి తెలంగాణలో అర్థం లేదు..అలాగే అలాంటి పదప్రయోగం కూడ ఎక్కడా జరగడం లేదు. ఓ రకంగా ప్రభుత్వం పరంగా కావచ్చు..రాజకీయపరంగా కావచ్చు..వారికి దక్కిన హామీగా చూడాలి. అలాగే వారు కూడా ఏనాడూ తాము విడిపోయామన్న బాధను కూడా ఎక్కడా వ్యక్త పరచడం లేదు. తమకు రెండు రాష్ట్రాలు ఒక్కటే అన్న భావనలో ఉన్నారు. ఇది కూడా ఓ మంచి పరిణమాంగా చూడాలి. ఈ క్రమంలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వారు స్వేచ్ఛగా ఓటు వేశారు. ఇప్పుడు కూడా అలాంటి వాతావరణంలోనే ఉన్నారు. కానీ ఇటీవలి ఘటనలు మరోమారు వారిని ఆందోళనకు గురిచేసేవిగా మారాయి. చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన తరవాత వస్తున్న ఎన్నికలు కావడంతో కొందరు పనిగట్టుకుని వారి మనోభావం ఇది.. అన్న రీతిలో విశ్లేషణలు చేస్తున్నారు. కొన్ని పత్రికలు, మీడియా సంస్థలు పనిగట్టుకుని ఇలాంటి పిచ్చికూతలు కూస్తున్నాయి. నిజానికి వారు ఇలాంటి ఆలోచనలేవీ చేయడం లేదు. చంద్రబాబు అరెస్ట్‌కు ఓటింగ్‌కు లంకెపెట్టాలని అనుకోవడం లేదు. సాఫీగా సాగుతున్న వారి జీవితాల్లో కొందరు వంకరగా చూస్తున్న తీరే ఆందోళన కలిగిస్తోంది. విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపార అవసరాల నిమిత్తం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటువారు ఇటు..ఇటు వారు అటు అన్నట్లుగా వెళ్లారు. ఆంధ్రాకు చెందిన లక్షలాది మంది తెలంగాణ రాష్ట్రంలో అనేక దశాబ్దాల క్రితమే స్థిరపడ్డారు. ఇక్కడే ఇళ్లు కట్టుకుని, పొలాలు కొనుక్కుని, వ్యాపారలు పెట్టుకుని స్థిరపడ్డారు. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనే ఇరవై లక్షలకు పైగా ఆంధ్రా ప్రాంతానికి చెందిన జనాభా ఉన్నట్లు గణాంకాలు తెలియ చేస్తున్నాయి. అదే విధంగా నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటూ ఇతర తెలంగాణ జిల్లాల్లో పది లక్షల వరకు ఆంధ్రులు స్థిరపడినట్లు అవే గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీరంతా సెటిలర్లుగా ముద్ర పడినా ఏనాడు ప్రాంతవాసులుగా జగడాలకు దిగిన దాఖలాలు లేవు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో తెలంగాణలో స్థిరపడిన ఆంధ్రులు అందరూ వారి స్వరాష్ట్రానికి వెళ్ళిపోతారని అనేక వార్తలు షికారు చేశాయి. కానీ అలాంటిదేమీ జరక్కపోగా, అనేకులు మళ్లీ వచ్చి హైదరాబాద్‌లో కొత్తగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.

ఇక్కడ రియల్ వ్యాపారంలో వారిదే పైచేయికూడా. కేవలం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు విభజన కారణంగా మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లారు. అమరావతికి మంచి ఊపు ఉంటుందన్న భావనలో కొద్ది మంది స్థిరాస్తి వ్యాపారులు, చిన్న, మధ్య తరహా వ్యాపారవేత్తలు అక్కడికి వెళ్ళడం జరిగింది. అలా హైదరాబాద్ నుంచి వెళ్ళిన వ్యాపార వేత్తలు అక్కడ ఎక్కువకాలం మనుగడ సాగించలేక తిరిగి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారన్నది కూడా అంతే వాస్తవం. ఈ పరిణామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు కావచ్చు..తెలంగాణలో ఉన్న అవకాశాలు కూడా కావచ్చని గుర్తించక తప్పదు. ఇందులో కుల రాజకీయ పరిణామాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో స్థిరపడిన ఆంధ్రులు అందరూ ఎటువంటి ఆటంకాలు లేకుండా సుహృద్భావ వాతావరణంలో తమ జీవనయానం కొనసాగిస్తున్నారు. ప్రశాంతంగా తమ పనితాము చేసుకుంటూ పోతున్న తెలంగాణ ఆంధ్రులను రాజకీయాలలోకి లాగి వారి ఓట్లను తమ ఖాతాలో వేసుకునేందుకు రాజకీయ పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో తప్పులేదు. కానీ చంద్రబాబు అరెస్ట్‌కు దీనికి లంకె పెట్టి వారిని టిడిపికి నిఖార్సయిన మద్దతుదారులుగా చిత్రీకరించడమే సరికాదు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ సందర్భంగా కొంత మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ ప్రాంతంలో వేలాదిగా ఒకచోట చేరి నిరసన వ్యక్తం చేశారు. ఐటి ఉద్యోగుల నిరసనలు హైటెక్ సిటీ ప్రాంతానికి పరిమితం అయ్యాయి. ఇదంతా చంద్రబాబు మీద ఉన్న అభిమానంతో చేసిందే కావచ్చు. కానీ ఇక్కడ స్థిరపడ్డవారిని కేవలం టిడిపికి చెందినవారుగా చూపుతూ ఓట్లవేట పెట్టడం సరికాదు. ఎందుకంటే వారు తమకు నచ్చినవారికి ఓటేసుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో రాష్ట్రం అంతా ఉద్యమాలు చేసినా ఎక్కడా ఆంధ్రాప్రాంత వారి భద్రతకు ఎలాంటి భంగం వాటిల్లలేదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెండు రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ పరిణామాలతో ముడిపడిన అంశం కనుక వారి ఓట్లు ఎటు అంటూ కొందరు..

తమకే అంటూ కొన్ని పార్టీల వారు చేస్తున్న ప్రయత్నాలు మాత్రం ఏవగింపుగా ఉన్నాయి. చంద్రబాబు అభిమానులగా వారిని చిత్రీకరించి లబ్దిపొందేలా కొన్ని పార్టీలు చేస్తున్న ప్రయత్నాలు కూడా సరికాదు. హైదరాబాద్‌లోని వివిధ కంపెనీలలో విధులు నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐటి ఉద్యోగులను ఓ వర్గానికి చెందిన వారుగా చూడరాదు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు వారిని రాజకీయాలకు వాడుకోవాలని చూడడం ఏమాత్రం సమర్ధనీయం కాదు. చంద్రబాబు నాయుడు సామాజిక వర్గానికి చెందిన కులస్థులు కొందరు రాజకీయ పార్టీల పంచనచేరి వారి మద్దతు తమకే అని ప్రాచరం చేసుకోవడం కూడా సరికాదు.

# బడుగుల అండను కోల్పోతున్న బిఎస్పీ

## ఆత్మపరిశీలన చేసుకోని మాయావతి

హైదరాబాద్: ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ నామావశిష్టంగా మారిపోవడం విషాదం. బడుగు వర్గాలకు అండగా నిలిచిన పార్టీ మట్టి కరచి పోవడం దేశంలో బడుగులకు గొడుగు లేకుండా పోయింది. దీనికితోడు మాయావతి నాయకత్వం కూడా ప్రభావవంతంగా లేదు. ఇలాంటి సందర్భంలో తెలంగాణలో ఐపిఎస్ పదవికి రాజీనామా చేసి బిఎస్పీలో చేరిన ప్రవీణ్ కుమార్ లాంటి వారికి ఈ ఫలితాలు నిస్తేజం కలిగించేవే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్పీ తెలంగాణలో ఎక్కడా ప్రభావం చూపలేదు. అలాగే బిఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో అనూహ్యంగా యాన రాజీనామా చేయడం, బిఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించడంతో పరువు పోగొట్టుకున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వమిర్శించి ఇప్పుడు అదే పార్టీలో చేరడం ద్వారా విలువలను తుంగలో తొక్కారు. తానే నామమాత్రపు రాజకీయనేతనని చాటుకున్నారు. దీంతో తెలంగాణలో ఇక బిఎస్పి ప్రస్థానం ముగిసినట్లుగనే భావించాలి. ఒకప్పుడు యూపిని ఏలడంతో పాటు, బడుగులకు ఆశాజ్యోతిగా ఉన్న బిఎస్పీ ఇప్పుడు ఉనికి కోల్పోవడం చూస్తుంటే..బడుగులకు కూడా ఆశలు సన్నగిల్లాయా అన్న అనుమానాలు వస్తున్నారు. అంతేగాకుండా యూపిలో అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది. సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగా మారిపోవడం గమనించాలి. ఈ పోరుతో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో పాటు కాంగ్రెస్ కూడా నలిగిపోయింది. ప్రియాంక పగ్గాలు తీసుకొని ప్రచారం చేసినా, యూపీలో 3 శాతం కన్నా తక్కువ ఓట్లకే కాంగ్రెస్ పరిమితమైతే, బిఎస్పీ అంతకన్నా దారుణ పరాభవాన్ని మూటకట్టుకుంది. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారీ పీఠమెక్కించాయి. గతంలో బిజెపి మద్దతుతో లేదా ఎస్పీ మద్దతుతో అధికారం నడిపిన మాయావతి ఎందుకనో నిస్తేజంగగా మారారు. తాజా రాజకీయాల్లో నామమాత్ర పాత్రకే పరిమితం అయ్యారు. బిఎస్పీ తన పూర్వ ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయింది. గూండాగిరీకి దూరంగా శాంతిభద్రతల పానలపై ప్రచారం యూపీలో బీజేపీకి కలిసొచ్చాయి. ఇంటింటా ఎన్నికలలో గెలుపోటములు ఎక్కువగా సెంటిమెంట్ అంశాల మీదే తప్ప, అసలు వాస్తవాల మీద ఆధారపడి ఉండవు. అయితే ఓటు బ్యాంకును కూడా కోల్పోవడం మాయావతి నాయకత్వ వైఫల్యం తప్ప మరోటి కాదు. కాన్షీరామ్ లాంటి బలమైన నేత ఇప్పుడు బిఎస్పీకి రావాలి. బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నారన్న ప్రభావం చూపాలి. ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటివేవీ బీజేపీ గెలుపును ఆపలేక పోయాయి. భావోద్వేగాలను ప్రేరేపించే ఈ ప్రయత్నం తాజా ఎన్నికల్లోనూ ఫలించింది. పార్టీ అధికారంలో ఉన్న యూపీలో లఖిమ్‌పూర్ ఖేరీ, హాథ్రస్ లాంటి ఘటనలు, ఉత్తరాఖండ్‌లో సీఎంల మార్పులు, గోవాలో అంతర్గత బలహీనతల లాంటి ప్రతికూలతలున్నా ఓటర్ల తీర్పు మాత్రం బీజేపీకే అనుకూలించింది. పోటాపోటీ ఉంటుందన్న ఉత్తరాఖండ్‌లో తుది తీర్పూ కాంగ్రెస్‌కు షాక్ కలిగించింది. నిజానికి బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీల్లోనే బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట దక్కుతుంది. అలాంటిది ఈ రెండు పార్టీలు ఈ ఎన్నికలతో తమ మూలాలను కోల్పోయాయి. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను ఈ ఎన్నికలు కలిగించాయి. విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో మరే పార్టీ దానికి పోటీలో లేవని నిరూపితం అయ్యింది. కులాల గురించి పోరాడుతున్న వారు సైతం బిజెపి గొడుగుకిందకు చేరుతున్నారు. ఈ ఫలితాలతో బిఎస్పీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. నిజానికి బిఎస్పీలో కూడా మాయావతి తిరుగేలని నియంతలా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే బిఎస్పీ, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ఆప్, బిజెపిలకు మళ్లుతోందని గుర్తించాలి. అదే సందర్భంలో పర్మినెంట్ ఓటు బ్యాంక్ కూడా ఇక ఉండబోదన్న సంకేతాలను గుర్తించాలి. కొత్త ఓటర్ల రాక,యువత ఆలోచనలు మారడం లాంటివి కూడా సంప్రదాయ ఓటుబ్యాంక్‌ను దెబ్బతీస్తున్నాయి. మోదీ పాపులారిటీకి యువత ఆకర్శితులు అవుతున్నారు. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే బిఎస్పీకి భవిష్యత్తు కష్టమే.

# అవినీతి వ్యతిరేకతతో అందలం ఎక్కిన కేజ్రీ !

జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌కు జరిగిన అవమానమే ఇప్పుడు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు జరిగింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఓ కేసులో ఇడి అరెస్ట్ చేయడంతో సిఎం పదవి కోల్పోయారు. ఆయన ముందే మేల్కొని..ఎన్‌డిఎలో చేరివుంటే ముప్పు తప్పేది. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మను అడిగివుంటే సలహా ఇచ్చివుండేవారేమో... అలాకాకుండా ఎవరికి వారు మోడీని ఢీకొంటామంటే..ఏదో ఒక అవినీతి కేసులో అరెస్ట్ కాక తప్పదని హేమంత్ సోరెన్, కేజ్రీవాల్‌ల విషయంలో స్పష్టమయ్యింది. కేజ్రీవాల్‌కు కూడాలిక్కర్ కేసు మెడకు చుట్టుకుంది. అన్నా హజారే స్ఫూర్తితో అవినీతి రహిత పాలన అంటూ ఓ అలలా దూసుకు వచ్చిన కేజ్రీవాల్ అవినీతి చట్రలో ఇరుక్కుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతికి వ్యతిరేకంగా.. సుపరిపాలన అందిచడమే లక్ష్యంగా.. అన్నాహజారే ఉద్యమంలోంచి పుట్టిన పార్టీగా దేశ ప్రజల దృష్టిలో ఆకట్టుకుంది. చీపురు గుర్తు ఊడ్చేస్తుందని భావించారు. సామాన్యుడి పార్టీగా అవతరించి దేశ రాజకీయాల్లో సంచలనాలు సృష్టించింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఢిల్లీలో మూడుసార్లు అధికారంలోకి వచ్చి పట్టు సాధించిన తర్వాత పంజాబ్‌లో అనూహ్య విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో 12.92 శాతం ఓట్లు, ఐదు ఎమ్మెల్యేలను గెలిచి బీజేపీకి సవాల్ విసిరే స్థాయికి చేరింది. గోవాలో గణనీయ ఫలితాలను అందుకున్నది. జాతీయ పార్టీగా గుర్తింపు సాధించి బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదిగే ప్రయత్నాల్లో ఉంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీకి ఆమ్ ఆద్మీ పార్టీ కొరకరాని కొయ్యగా మారిపోయింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఢిల్లీలో చిత్తుగా ఓడించింది. ఈ నేపథ్యంలో ఆమ్‌ఆద్మీ పార్టీని బీజేపీ పెద్దలు లక్ష్యంగా చేసుకున్నారనే వాదన బలంగా వినిపిస్తున్నది. ఆప్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగానే కేంద్రంలోని పెద్దలు పావులు కదుపుతున్నారని, ఈ దిశగానే దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారనే ఆరోపణ ఉంది. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే ఆప్ ఏర్పడ్డ తరవాత ఢిల్లీలో,పంజాబ్‌లో చరిత్ర సృష్టించారు. అతి తక్కువ సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దేశం మొత్తం పార్టీని విస్తరించేందుకు ఆప్ అధినేత కేజీవ్రాల్ అడుగులు వేస్తూ వచ్చారు. ప్రాంతీయ పార్టీగా ప్రారంభమై.. తక్కువ కాలంలో జాతీయపార్టీగా ఎదిగింది. పంజాబ్‌లోనూ అధికారం చేపట్టింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఎంత వేగంగా ప్రజలను ఆకట్టుకుందో.. అంతే వేగంగా అవినీతి ఆరోపణల్లో ఆ పార్టీ కూరుకుపోయింది. అథఃపాతాళానికి పోయిందనే చెప్పాలి. నిక్కచ్చిగా ఉండివుంటే కేజ్రీవాల్ ప్రత్యామ్నాయ నేతగా ఎదిగి ఉండేవారు. ఎన్‌డిఎలో చేరినా మంచి అవకాశాలు ఉండేవి. కానీ మొండితనం, ఎవరు చెప్పినా వినని తత్వం, కాంగ్రెస్ పంచన చేరడం వంటివి కూడా ఆయనకు ఓ రకంగా మైనస్‌గా మారాయనే చెప్పాలి. ఇకపోతే లిక్కర్ కేసుతో పాటు, పలు కేసుల్లో ప్రస్తుతం ఆప్ సీనియర్ నేతలంతా జైల్లో ఉన్నారు. పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ పరిస్థితి కూడా అక్కడికే దారితీసింది. లిక్కర్ కేసులో ఇప్పటి వరకు ఇడి సమన్లను ఖాతరు చేయకుండా వచ్చారు. అనూహ్యంగా హైకోర్టు అరెస్టును అడ్డుకోలేమంటూ ఉత్తర్వులు ఇవ్వడంతో గురువారం రాత్రి కేజీవ్రాల్‌ను ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టిన తరవాత రిమాండ్ విధిస్తే జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పకపోచ్చు. ఈడీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందేందుకు కేజీవ్రాల్ చివరి వరకు ప్రయత్నించారు. 9 సార్లు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసినా విచారణకు హాజరుకాలేదు. రాజకీయ కుట్రలో ఈడీ పావుగా మారిందని ఆప్ ఆరోపిస్తూ వస్తోంది. చివరికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చిన గంటల వ్యవధిలో ఈడీ అధికారులు కేజీవ్రాల్‌ను అరెస్ట్ చేశారు. పలు కేసుల్లో ఆప్ కీలక నేతలు ఇప్పటికే అరెస్ట్ అయి ఏళ్ల తరబడి జైల్లోనే ఉన్నారు. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీలో అతిషి, రాఘవ్ చద్దా, గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్‌తో సహా మరికొందరు నేతలు మాత్రమే గుర్తింపు గల ముఖాలుగా కనిపిస్తున్నాయి. అయితే ఢిల్లీలో మినహా దేశ వ్యాప్తంగా ప్రభావం చూపే నాయకులు అయితే పెద్దగా లేరనే చెప్పుకోవాలి. ఆప్ ఏర్పాటుకు అన్నా హజారే ఉద్యమంలోనే పునాది పడింది. అరవింద్ కేజీవ్రాల్‌తో పాటు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్ వంటివాళ్లు పార్టీ ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, సంజయ్ సింగ్, సోమనాథ్ భారతి, అతిషి, రాఘవ్ చద్దా, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు అరవింద్ కేజీవ్రాల్‌కు అండగా నిలిచారు. కుమార్ విశ్వాస్ లాంటి వారు వెనక్కి వెళ్లారు. దేశ ప్రజలు వీరిపై విశ్వాసం ఉంచారు. దీంతో ఆ పార్టీకి దేశ, విదేశాల నుంచి భారీగా నిధులు వచ్చాయి. ఫలితంగా ఢిల్లీలో అరవింద్ కేజీవ్రాల్ వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. అయితే పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ వ్యవహార శైలి, ఆయన విధానాలపట్ల అసంతృప్తితో కొందరు నేతలు పార్టీని వీడారు. ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్, జర్నలిస్ట్ అశుతోష్ వంటివారు పార్టీని వీడారు. ఆ తర్వాత ఆప్ అన్ని రాజకీయ పార్టీల వంటిదేననే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకుంది. అవినీతికి వ్యతిరేకంగా అడుగుల వేసినా చివరకు అన్నా హజారే కూడా ఆ పార్టీని ఈసడించుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ వెలుగులోకి రావడంతో ఆ పార్టీకి అది మాయని మచ్చగా మారింది. ఇప్పుడు అన్నా హజారే అండ కూడా ఆపార్టీకి కానీ, కేజ్రీవాల్‌కు కాని లేదు. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో బలంగా ఎదిగిన ఆప్.. అవే అవినీతి ఆరోపణల్లో కూరుకుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతి ఆరోపణలతో మొదట సోమనాథ్ భారతిని, ఆ తర్వాత సత్యేందర్ జైన్ జైలుకు వెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కుడిభుజంగా ఉన్న మనీష్ సిసోడియా తీహార్ జైలులో ఉన్నారు. ప్రస్తుతం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది.

# ఓట్ల కోసం అంబేడ్కర్ జపం !

దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు.ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. ప్రతి ఎన్నికల్లో అది



బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించకుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్దరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా..ఓహో అంటూ కాలం గడుపుతున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్దరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి. అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్ధించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం.

## పౌల్ట్రీ పరిశ్రమలో నష్టాలే ఎక్కువ

- ధరలు పెరుగుతున్నా నష్టాలే అధికం
- పరిశ్రమల యజమానుల ఆవేదన



**విజయవాడ:** కరోనా దెబ్బతో తొలినాళ్లలో పౌల్ట్రీ పరిశ్రమ విలవిల్లాడుతోంది. చికెన్ అమ్మకాలు తగ్గాయి. పలు ప్రాంతాల్లో అయితే ఏకంగా కోళ్లను బొందపెట్టారు. అమ్ముకోలేక, కోళ్లను సాకలేక రైతులు నానాయాతన పడ్డారు. చికెన్ కిలో ధర 50కి పడిపోయింది. కానీ ఇప్పుడు మళ్లీ ధరలు పెరిగాయి. కిలో 300కుచేరువలోకి వచ్చింది. దీనికితోడు ఎండాకాలం కావడంతో మరింతగా ధరలుపెరిగే అవకాశం ఉంది. అయినా నష్టాలు తప్పడం లేదని పౌల్ట్రీరైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండేళ్లలో కరోనా దెబ్బకు అన్ని రంగాల్లో మాంద్యం నెలకొంది. మార్కెట్లు కుప్పకూలాయి. బంగారం ధరలు అందుకోలేనంతగా పెరుగుతున్నాయి. ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నవారికి ప్రభుత్వం పారిశ్రామిక రాయితీలు ఇస్తూ వస్తోంది. కానీ ధరలతో దెబ్బతింటున్న సామాన్యులకు మాత్రం ఊరట దక్కడం లేదు. రాష్ట్రంలో పౌల్ట్రీరంగం దాదాపు 25 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నది. కోళ్లు, గుడ్లు మంచి ప్రొటీన్ అని, ఎలాంటి అనుమానాలు లేకుండా తినాలని.. వస్తున్నప్రచారం నేపథ్యంలో ఇప్పుఉడిప్పుడే పౌల్ట్రీ పరిశ్రమ మళ్లీ పుంఉకుంటోంది. కరోనా కారణంగా పౌల్ట్రీ రంగం కుదలేయ్యింది. మనిషి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మాయదారి మహమ్మారి కరోనా.. అన్నిరంగాలను దెబ్బేసింది. దీనికి తోడు వేసవిలో సాధారణంగా వచ్చే వైరసతో కోళ్లు చనిపోతుండడం కూడా పరిశ్రమకు శాపంగా మారింది. బర్డ్ ఫ్లూ వచ్చినపుడు ఎలాంటి పరిస్థితి ఉందో కరోనా కారణంగా పరిస్థితి ఘోరంగా ఉంది. కేవలం అపోహల వల్లే పరిశ్రమ దారుణంగా దెబ్బతింది. బర్డ్‌ఫ్లూ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పావలా వడ్డీకి రుణాలు ఇప్పించాయి. ఇప్పుడు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదుకోకపోతే పౌల్ట్రీ రంగం నామరూపాల్లేకుండా పోతుంది. దీనిపై ఆధారపడ్డ అనేక అనుబంధ పరిశ్రమలూ దెబ్బతింటాయి. దీని నుంచి గట్టెక్కకపోతే ఈ రంగంపై ఆదారపడి జీవిస్తున్న లక్షలాదిమందికి ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది.

# రైతులను ఆదుకోలేని బీమా పథకాలు

ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైపుణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో



పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ వైపుగా ఆలోచనలు చేసి సమగ్ర పంటల బీమా అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది. అలాగే నకిలీ విత్తనాలు అంటగట్టే వ్యాపారులపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి.

## దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళు తున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి చిహ్నమా అన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చించలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాదికారులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి పూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలివిడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్ధం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 25 ఏళ్లలోపు యువకుల కోసం రైట్ టు అప్రెంటీస్‌షిప్ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామిన తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. ఇకపోతే సీనియర్ సిటిజన్ల కోసం రెండు పార్టీలు తమ మేనిఫెస్టోలో వివిధ హామీలు ఇచ్చాయి. 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులకు జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద పెన్షన్‌ను వెయ్యి రూపాయిలకు పెంచుతామని చెప్పింది. సీనియర్ సిటిజన్లకు ప్రజా రవాణాలో ప్రయాణ రాయితీలను పునరుద్దరిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. రెండు పార్టీలు అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టోలో పథకాలను పొందుపర్చాయి. కానీ సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ఈ రెండు పార్టీలకు లేదని గతంలో వీరి పాలనా కాలం తీరు చూస్తే అర్థం చేసుకోవచ్చు

# ప్రజల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

### - ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టని విపక్షం - మోడీ వికసిత భారత్ పేరుతో డంబాచారం

**న్యూఢిల్లీ:** వికసిత భారత్ పేరుతో ప్రకటనలు మార్మోగుతున్నాయి. ప్రజలకు ఎలా మేలు చేశారో మోడీ గ్యారెంటీలతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ సామాన్యులకు మాత్రం ఏం మేలు జరిగిందో చెప్పడం లేదు. ఉచిత రేషన్ అంటున్నారు. కోట్లాది ఇళ్లు కట్టామని అంటున్నారు. ఇన్ని చేసినా ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఆర్థిక విధానాలు సామాన్యులకు గుదిబండగా మారుతున్నాయి. వారి ఆర్థిక జీవనచిత్రం ఛిద్రం అవుతోంది. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఈ విషయాలపై పార్లమెంటులో ఎక్కడా చర్చించడం లేదు. రాజకీయంగా తమకు లబ్ది చేకూర్చే విషయాలపై మాత్రమే విపక్షాలు గొంతెత్తుతున్నాయి. అందుకోసం పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తున్నాయి. నిజానికి అంతకు మించిన సంక్షోభం ఇప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పాన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయడం...వచ్చే ఆర్థిక సంవత్సరం జీవితబీమా మొత్తంపై టాక్స్ విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారంగా మారబోతోంది. ఈ దొంగ దోపిడీ నిర్ణయాలను విపక్షాలు కనీసం గమనించినట్లుగా కూడా లేదు. ఇప్పటికే పాన్‌తో ఆధార్ లింక్ అయివుంటే ఫర్వాలేదు.. కానీ లింక్ చేయాల్సిందే. దీనికి కూడా ఐటి విభాగం ఒక్కో వ్యక్తికి వేయ రూపాయలు వసూలు చేస్తోంది. ఇక నెట్ సెంటర్లలోకి వెళ్లి లింక్ చేసుకోవాలంటే అదనంగా మరో 200 రూపాయలు కట్టాల్సి వస్తోంది. ఇది సామాన్యులపై ఎంతగా భారం పడుతుందో కేంద్ర పాలకులు గమనించడం లేదు. ప్రతి పనికీ ఆధార్, పాన్ అవసరం కావడంతో ప్రజలు తప్పనిసరిగా లింక్ చేసుకుం టున్నారు. ఇదికూడా కేంద్రానికి ఆదాయ వనరుగా మారింది. ఇలా లింక్ చేయడం వల్ల కేంద్రానికి కనీసంగా ఓ 40,50వేల కోట్ల ఆదాయం సమకూర బోతోంది. అలాగే లింక్ చేయకుంటే 50వేలకు పైగా లావాదేవీలపై పదివేల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. ఇది ప్రజల్లోకి పెద్దగా వెళ్లడంలేదు. దీనిని వెంటనే ప్రజలు గమనించి ముందుకు వెళితే మంచిది. ఇకపోతే ప్రజలు పైసాపైసా పొదుపు చేసుకుని కట్టే జీవితబీమా పాలసీపైనా ఇప్పటికే జిఎస్టీ వసూలు చేస్తున్నారు. హెల్త్ పాలసీలపైనా జిఎస్టీ పేరుతో దండుకుంటున్నారు. గత ఏప్రిల్ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఎవరైనా కూడా కొత్తగా జీవితబీమా చేయదల్చుకుంటే... పాలసీ మెచ్యూరిటీ అయిన తరవాత వచ్చే రాబడిపైనా పన్ను విధించబోతున్నారు. ఇది కనీసం 6శాతంగా ఉండబోతోంది. మోడీ ప్రభుత్వం ఇలా ప్రజలను వేపుకుతింటున్న తీరును ప్రజలు గమనించాలి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు మోత మోగిస్తున్నాయి. అయితే తెలివిగా ఎన్నికల ముందు వంద రూపాయలు తగ్గించారు. పెట్రోధరలు మంటపెడుతున్నాయి. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్‌టీ వరకు ప్రజల జీవితాలను మోడీ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతు న్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడాల్సిన దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. అయినా తమేదో ఘనకార్యం చేస్తున్న ట్లుగా బిజెపి పాలకులు బాకాలు ఊదుతు న్నారు. కాంగ్రెస్ కూడా ఇలాంటి సమస్యలపై ఫోకస్ చేయడం లేదు. వారు కూడా ఓట్ల కోసం నగదు బదిలీ పథకాలనే నమ్ముకున్నారు. మహిళలకు ఏటా లక్ష వరకు ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు. ఇప్పటికే జీఎస్టీ భయాలు వెన్నాడు తున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు ఈ ప్రభుత్వం భరోసగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులుకుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే గత పదదేళ్ల కాలం గడిపారు.

# గవర్నర్ల తీరు మారేదెప్పుడు

మన దేశంలో గవర్నర్ వ్యవస్థ ఎప్పుడూ వివాదమే. రాష్ట్రాల వ్యవహారాల్లో



వేలు పెట్టడం..విపక్ష పార్టీలు అధికారంలో ఉంటే ఇబ్బంది పెట్టడం చూస్తూనే ఉన్నాం. ఇందుకు బిజెపియేతర పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న వివాదాస్పద వ్యవహారాల్లే నిదర్శనం. ఇలా వ్యవహరించడం కొత్తేమీ కాదు. ఏదో ఒక రాష్ట్రం లో గవర్నర్లు తరచూ వివాదాల్లో చిక్కుకోవటం లేదా వివాదాలకు కేంద్ర బిందువులుగా మారడం చూస్తూనే ఉన్నాం. కేరళ,బెంగాల్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో ఇలాగే జరుగుతోంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో రాజకీయంగా విభేదిస్తున్న కేరళ, తమిళనాడు, తెలంగాణ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో గవర్నర్లకు ప్రభుత్వాలకు మధ్య సత్సంబంధాలు లేవన్న విషయం తెలిసిందే. తమిళనాడులో అనేక విషయాల్లో అక్కడి గవర్నర్ ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూనే ఉన్నారు. గతంలో గవర్నర్లుగా ఉన్నవారు ప్రజాస్వామ్య రాజకీయాల్లో అనుభవం ఉన్నవారు ఉండేవారు. వారికి రాజ్యాంగం గురించి అవగాహన ఉండడం లేదా న్యాయ సలహాలు తీసుకుని హుందాగా నడచుకొనేవారు. ఎవరి పరిమితికి లోబడి వారు నడుచుకొనేవారు. అప్పుడు రాజకీయంగా పెద్దగా ఏ సమస్యా రాలేదు. అయితే 1980 తర్వాత గవర్నర్ల నియామకం విచక్షణారహితమై పూర్తిగా రాజకీయ రంగు పులుముకున్నది. అందుకు తగినట్టే ఉన్నది గవర్నర్ల నడవడిక కూడా మారింది. ఇది రామ్‌లాల్ విషయంలో పరాకాష్ఠకు చేరింది. అప్పట్లో ఉమ్మడి ఎపికి సిఎంగా ఉన్న ఎన్టీరామారావును పదవీచ్యుతుడిని చేయడంతో రాష్ట్రప్రభుత్వాలను కూలదోసే ప్రక్రియ పరాకాష్టకు చేరింది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వాలను ఏదో కారణంతో కూలదోయడం అలవాటుగా ఉండేది. ఇక తెలంగాణ విషయానికి వస్తే..తమిళిసై గవర్నర్‌గా వచ్చిన నాటి నుంచి అన్నీ వివాదాలే. సహజంగానే ఆమె తమిళనాడు బిజెపికి చెందిన పార్టీ నాయకురాలు. అందుకే కావచ్చు ఏదో ఒక విషయంలో గిల్లికజ్జాలు పెడుతూనే ఉన్నారు. తాజాగా మండలి భ్యుల నియామక విషయంలో గవర్నర్ చర్య వివాదాస్పదమైంది. కేబినేట్ నిర్ణయాన్ని కూడా తోసిపుచ్చిన తీరు దారుణం. ఇదొక్కటే కాదు గతకొంతకాలంగా అనేక బిల్లుల వ్యవహారంలో కూడా గవర్నర్ ఘర్షణ వైఖరినే అవలంబిస్తూ వచ్చారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపటంలో కానీ, రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరంగా గవర్నర్ ఆమోదం కోసం పంపే సాధారణ ప్రతిపాదనలను ఆమోదించటంలో తమిళిసై పక్కన పెడుతూ వచ్చారు. ఇలా రాజ్‌భవన్ నుంచి అనేక అవరోధాలు ఎదురుకావడం తెలంగాణలో సాధారణం అయ్యాయి. గతంలో నరసింహన్ గవర్నర్‌గా ఉన్నప్పుడు బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ మంచి సయోధ్య ఉండేది.బిజెపి పార్టీ తరపున క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న తమిళ సైని తెలంగాణ గవర్నర్‌గా నియచించారు. దీంతో ఆమె వ్యవహారాలన్నీ రాజకీయంగానే ఉంటూ వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటా కింద కౌన్సిల్ సభ్యులుగా నియామకానికి ఇద్దరి పేర్లను సిఫారసు చేస్తే గవర్నర్ ఆ పేర్లను తిరస్కరించడం అన్నద ఇ ఈ వ్యవహారంలో పరాకాష్టగా చెప్పకోవాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమంటే గవర్నర్ లేవదీసిన అభ్యంతరాలు రాజ్యాంగపరమైనవి కాకుండా రాజకీయ అభ్యంతరాలుగా కనిపిస్తున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 71(5) ప్రకారం గవర్నర్ కౌన్సిల్‌కు నియమించే వారు సాహిత్యం, సైన్స్, కళలు, సహకార రంగం, సంఘసేవలో ప్రవీణులై ఉండాలి. ఈ నిబంధన ప్రకారం ప్రభుత్వం రెండు పేర్లను సామాజిక సేవ చేసినవారుగా గుర్తించి గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ వారిద్దరినీ రాజకీయ నేపథ్యం ఉన్నవారిగా గుర్తించి తిరస్కరించారు. రాజకీయాలతో సంబంధం లేని వారిని మాత్రమే పరిశీలిం చాలని కూడా ఆదేశించారు. రాజకీయంలో ఉన్నవారు సంఘసేవ చేయడం లేదా? తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన వారిని కానీ, ఉద్యమానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకరించిన వారిది సంఘసేవ కాదా అధికార బిఆర్‌ఎస్ ప్రశ్నిస్తోంది. గవర్నర్ అసలు రాజకీయం చేస్తున్నారని మంత్రులు ఇప్పటికే విరుచుకుపడ్డారు. రాజ్యసభకు కూడా రాజకీయ నేపథ్యం ఉన్నవారిని ఎప్పటి నుంచో నియమిస్తున్నారు. ప్రస్తుతం రాజ్య భలో నామినేటెడ్ కేటగిరీలో 10 మంది ఉన్నా రు. అందులో అయిదుగురు బీజేపీకి చెందినవారే. దీనికి రాష్ట్రపతిని నిలదీయాలా లేక సిఫారసు చేసిన మోదీ ప్రభుత్వాన్ని నిలదీయాలా అన్న ప్రశ్నలు వచ్చాయి. నిజానికి అసహజ పరిస్థితులు ఎదురైతే తప్ప రాజ్యాంగబద్ధ ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టించటం సరికాదు. గవర్నర్ చర్య రాజ్యాంగస్ఫూర్తికి భిన్నంగా ఉందనటంలో ఎలాంటి సందేహం లేదు. రాజ్యాంగాన్ని రక్షిస్తానని ప్రమాణం చేసినవారే దాని ఉల్లంఘిస్తే, ప్రజాస్వామ్య పక్రియకు అర్థమేమిటని తమిళనాడు సిఎం స్టాలిన్ గట్టిగానే నిలదీసారు. తమ రాష్ట్రానికి ఈ గవర్నర్ రవి వద్దంటూ పోరాడారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ బెంగాల్ గవర్నర్‌గా ఉన్న కాలంలో ఇలాంటి గిల్లి కజ్జాలే సాగాయి. మన రాజ్యాంగం గవర్నర్‌కు కొన్ని సందర్భాల్లో విచక్షణాధికారాలు కట్టబెట్టింది. అయితే ఆ గవర్నర్ కూడ ఆ రాజ్యాంగానికి లోబడే పనిచేయాలి. మొత్తంగా గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలన్న డిమాండ్ ఇప్పుడు సర్వత్రా వస్తోంది. నిజానికి దీనివల్ల దేశానికి పెద్దగా ఉపయోగమేమీ లేదు. ఇటీవలి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎన్నో అంశాలను చర్చిస్తారని అనుకున్నారు. ఇలా గవర్నర్ వ్యవస్థ ఎత్తివేత గురించి చర్చించి వుంటే మోడీకి అన్ని పార్టీలు మద్దతు పలికేవి.

# నాలుగు ట్రిలియన్ల అబద్ధపు ప్రచారం!



అదిగో పులి అంటే..ఇదిగో తోక అన్నట్టు బీజేపీ సంఘ్ పరివార్ దేన్నయినా సునాయాసంగా ప్రచా రం చేయగలరు. వెనకా ముందూ ఆలోచించకుండా ఒకరి తరువాత ఒకరు నేతలు సామాజిక మాధ్య మాలలో అదరగొడతారు. ఇప్పుడు కూడా అదే జరిగింది. జీడీపీ పరంగా భారత్ 4 ట్రిలియన్ డాల ర్లను దాటి వేసిందంటూ బీజేపీ ప్రచారం చేసింది. అయితే ఇదంతా బోగస్ అని తేలింది. ప్రజలను భ్రమల్లో పెట్టటానికి, మీడియా హెడ్‌లైన్లలో నిలవటానికే ఆ ప్రచారం చేశారని ప్రతిపక్ష కాంగ్రెస్ పే ర్కొంది. బీజేపీ నేతల ప్రచారానికి తగినట్లుగానే కేంద్ర ఆర్థికశాఖగానీ, జాతీయ గణాంకాల కార్యాల యంగానీ ఈ వార్తలను ధ్రువీకరిస్తూ ఎటువంటి ప్రకటన చేయలేదు. భారత్ ఇంకా నాలుగు ట్రిలియ న్ డాలర్ల జీడీపీ స్థాయికి చేరుకోలేదని సంబంధిత ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. దీనిని బట్టి తాము విన్న సమాచారం నిజమో, అబద్ధమో తెలుసుకోకుండా ప్రచార బాకాలు ఊదారు బీజేపీ నే తలు. భారత ఆర్థిక వ్యవస్థ మొట్టమొదటి సారిగా 4 ట్రిలియన్ డాలర్లు దాటిపోయిందన్న పుకారును బిజెపి వర్గాలు ఈ విధంగానే ప్రచారంలో పెట్టారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సమా చారం అంటూ ఇది బయటకు పొక్కగానే అంతర్జాతీయంగా భారత ఖ్యాతిని పెంచుతున్న అసాధా రణ పరి ణామం అంటూ కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' (మాజీ ట్విట్టర్)లో ఒక సందే శం పోస్టు చేశారు. ఆ వదంతి స్క్రీన్ షాట్‌ను జత చేశారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈయనకు గొంతు కలిపారు. దార్శనికుడైన, చైతన్యవంతుడైన నాయకుని సారథ్యంలోనే ఇది సాధ్య మని ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ ఫడ్నవీస్ అందులో శ్లాఘించారు. ప్రధాని మోడీని అ భినందించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఇదే పని చేశారు. మనం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేస్తున్నాం ఇది మోడీ గ్యారంటీ అని ఆయన పేర్కొన్నారు. ఇంకా మరి కొంత మంది బిజెపి నాయకులూ ఇదే విధంగా ఆత్మస్తుతికి పాల్పడ్డారు. ప్రధాని మోడీని పైకెత్తి వేశారు.ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడని పించుకొంటున్న గౌతమ్ అదానీ ఈ సందర్భంగా భారత దేశాన్ని అభినందించారు. మరి రెండేళ్ళలో ఇండియా ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కాను న్నదని ప్రకటించారు. మువ్వన్నెల జెండా అదే పనిగా వెలుగులు చిమ్ముతున్నదని అన్నారు. అయితే ఇందులో ఏమాత్రం నిజంలేదని లెక్కలు చెబుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవ త్సరంలో దేశం 10.5 శాతం జిడిపి (స్థూల దేశీయోత్పత్తి)ని సాధిస్తే ఆర్థిక వ్య వస్థ 3.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకొంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే 2024-25లో మా త్రమే మన ఆర్థిక వ్యవస్థ 4.2 ట్రిలియన్ డాలర్లకు చేరుకొనే అవకాశముంది. ప్రస్తుతం అతి పెద్ద ఆ ర్థిక వ్యవస్థల్లో ఇండియా 5వ స్థానంలో వుంది. 4వ స్థానంలో వున్న జపాన్‌ను మించిపోవాలంటే కనీ సం మరి మూ డేళ్ళు పడుతుందని ఐఎంఎఫ్ నిపుణులు చెబుతున్నారు. అలాగే ప్రస్తుతం మూడో స్థానంలో గల జర్మనీని దాటాలంటే ఆ తర్వాత మరొక ఏడాది పడుతుందని అంచనా వేస్తున్నారు. 2027 నాటికి ఇండియా మూడవ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే వచ్చే కొద్ది సంవత్సరాల్లో సగటున సాలీ నా 9.19 శా తం వృద్ధిని సాధించవలసి వుంటుంది. 2013-2018 మధ్య 11.8 శాతం, 2019 2023 మ ధ్య 10 శాతం సగటు వృద్ధిని భారత ఆర్థిక వ్యవస్థ సాధించింది. 202324 మొదటి త్రైమాసికంలో ఈ వృద్ధి 8 శాతంగానే నమోదైంది. వాస్తవాలు ఇలా వుండగా వున్నపళంగా 4 ట్రిలియన్ డాలర్లను దాటి పోయామనే సమాచారం ఎక్కడి నుంచి వచ్చింది? దీనిని ఒక యూ ట్యూబ్ వీడియో నుంచి తీసుకొ ని ప్రచారంలో పెట్టినట్టు రూఢి అవుతున్నది. ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ, రాజస్థాన్‌లలో ప్ర ధాని మోడీ గొప్పతనాన్ని చాట డానికి ఈ తప్పుడు సమాచార వ్యాప్తి అసాధారణ స్థాయిలో జరుగు తున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు సామాజిక మాధ్యమాన్ని విశేషంగా వాడుకొంటున్నారు. ఇంతకు ముందు చత్తీస్‌గఢ్‌లో కూడా ఇదే పని చేశారు. ఇండియా 4 ట్రిలియన్ డాలర్లకు చేరుకొన్నదని న మ్మించడానికి 190 దేశాల జిడిపి అంకెలను తప్పుడుగా పేర్కొంటూ ప్రచారం చేస్తున్నారని తెలి సింది. నిజానికి, భారత ఖ్యాతి వెలిగిపోతున్న సంపదలో కాదు...పేదలు అత్యధిక సంఖ్యలో గల దేశంగా భారతదేశ ఖ్యాతి మార్మోగిపోతోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 81.35 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారు. వీరిలో 75 శాతం మంది గ్రామీణులు కాగా, 50 శాతం మంది పట్టణ ప్రాంతాలకు చెందినవారు. 80.48 కోట్ల మందికి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని వర్తింప చేస్తున్నారని ఈ నెల 15వ తేదీ తర్వాత వెల్లడైంది. కాబట్టి ఇంత మంది పేదలు న్న దేశం జిడిపి వృద్ధిలో ఎంత ఎదిగినా పేదలకు ఉపయోగం ఏమిటి?

# మారుతున్న రాజకీయ స్వరూపం !

ప్రశ్నించే గొంతులను వినిపించుకోకపోతే... ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకమవుతుందని పాలకవర్గాలు గ్రహించలేక పోతున్నాయి.ఈ యేడది పరిస్థితులు,పాలకుల తీరును గమనిస్తే ఇది స్పష్టంగా గమనించ వచ్చు. కేంద్రంలోని బిజెపి కావచ్చు ...లేదా ఉభయతెలుగు రాష్ట్రాల్లోని పాలకులు కావచ్చు..దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీల పాలకులు కావచ్చు..పాలకులుగా ప్రజల ఆందోళనలు అర్థం చేసుకోలేక పోయారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ మూల్యం చెల్లించుకున్నారు. తనకు తిరుగులేదని, జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పుతానని చెప్పి విర్రవీగి చతికిలపడ్డారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పట్టించు కోకుండా ..మళ్లీ మాదే అధికారం అని విర్రవీగిన కెసిఆర్ అహంకారంపై ప్రజలు తిరుగుబాటు చేశారు. గత ఐదేళ్లలో ధరలు దాడి చేశాయి. ఆర్థిక వ్యవస్థ కుదేల యింది. నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. స్థూల దేశీయోత్పత్తి జిడిపి బాగా క్షీణించింది. దేశంలోని కార్పొరేట్లు... వ్యాపారు లు, భూస్వామ్యులు, బడా విదేశీ పెట్టుబడి దారులు మరింతగా బలపడ్డారు. అంతిమంగా సామాన్యులు బాగా బలహీనపడ్డారు. వీటిని చక్కదిద్దే ప్రయత్నాలు జరగడం లేదు. కేంద్రంలోని బిజెపి మరోమారు అధికారంకోసం అర్రులు చాస్తోంది. తెలంగాణ లో కనీసం పది పార్లమెంట్ సీట్లపై గురిపెట్టింది. మొన్నటి ఎన్నికల్లో కొంతమెరుగైన పరిస్థితిని గమనించి కావచ్చు... బిజెపిలో ఆశలు పుట్టాయి. అందుకే హైదరాబాద్ వచ్చిన అమిత్ షా ఇదే విషయం ఉద్బోధించి వెళ్లారు. ఆశపడడంలో తప్పులేదు. కానీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చామా లేదా అన్న చర్చ చేయడం లేదు. తెలంగాణలో ప్రజాపాలనకు తెరలేచింది. ప్రజలకు గొంతు విప్పే అవకాశం వచ్చింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం...ప్రజల్లో ఓ రకమైన భరోసా దక్కడం..గత పాలకుల పాపాలు బయటపడడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం దేశంలో వస్తున్న మార్పులను గమనించడం లేదు. ఎదుటి పార్టీలను అణచివేయడం...డబ్బులను పప్పుబెల్లాల్లా పందేరం చేయడంతో తన అధికార పీఠాన్ని పదిలం చేసుకోవచ్చన్న ధీమాతో రాజకీయాలు చేస్తున్నారు. ఎపిలో కూడా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. షర్మిలను రంగంలోకి దింపడం ద్వారా పోయిన ప్రతిష్టను పొందాలని చూస్తోంది. ఇది సాధ్యమా కాదా అన్నది మున్ముందు తేలనుంది. అయితే పాలకులు మాత్రం ప్రజలు సమస్యలు తమ ఎజెండాలో లేవన్న స్థిరాభిప్రా యంలో ఉన్నారు. ఇకపోతే మోడీని వ్యతిరేకించే శక్తులు ఏకం కావడం మొదలయ్యింది. ఏకపక్ష నిర్ణయాలతో మోడీ ప్రజాభి ప్రాయాలను తుంగలో తొక్కుతున్నారు. ఇటీవల మూకుమ్మడిగా పార్లమెంటులో ఎంపిల సస్పెన్షన్ బిజెపి అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు పరాకాష్టగా చూడాలి. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర రాజకీయ ప్రయోజనాలు ఇచ్చిందనడానికి కర్నాటక, తెలంగాణ పరిణామాలు నిదర్శనంగా చూడాలి. ప్రత్యామ్నాయ రాజకీయ ఆలోచనా విధానంపై చర్చకు అవకాశం ఇచ్చింది. ఇండియాకూటమిలో ఎన్ని లుకలుకలు ఉన్నా కాంగ్రెస్ కేంద్రంగా విపక్షాలు కలసి వెళ్లని పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యంలో ఎక్కడో ఒకచోట ప్రశ్నించే తత్వం రావాలి. కేంద్రంలోని బిజెపిని ఢీకొనేందుకు వివిధ రాష్ట్రాల్లో ప్రత్యామ్నాయ శక్తులు సమాయత్తమవుతున్నాయి. అయితే పాలనలో ఉన్న వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయపార్టీలు తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ.. కేవలం మోడీవైపు వేలెత్తి చూపుతున్నాయి. దీనిని కూడా ప్రజలు స్వాగతించరని గుర్తించాలి. నిజానికి స్థానిక ప్రభుత్వాలపై ప్రజలు ధిక్కార స్వరాలు వినిపిస్తున్నాయి.. బిహార్‌లో బిజెపి ప్రభుత్వాన్ని వదిలించుకుని మహాకూటమి సర్కార్ ఏర్పాటు చేసిన నితీశ్ కుమార్ వ్యవహారశైలి కూడా పెద్దగా ఆశాజనకంగా లేదు. ఢిల్లీలో బిజెపి ఉధృతిని అడ్డుకుని పంజాబ్,ఢిల్లీల్లో పాగా వేసిన అరవింద్ కేజ్రీవాల్ మరోవైపు సవాల్ చేస్తున్నా..ఆయన అనుచరులు కూడా పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయారు. తన ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీగా మార్చి కేసీఆర్ కూడా బిజెపిపై సవాళ్లు విసిరి చతికిల పడ్డారు. రాజకీయంగా చూస్తే, గడచిపోతున్న సంవత్సరం అంతా మోదీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీకి పెద్ద విజయాలనే అందించింది. తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో అధికార పగ్గాలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల్లో సాధించిన విజయాలే 2024లో జరిగే ఎన్నికల్లో బిజెపి తిరిగి జాతీయ స్థాయిలో అధికారం చేజిక్కించు కుంటుందన్న ధీమాలో బిజెపి నేతలు ఉన్నారు. అందుకే బిజెపి తన పూర్తి దృష్టిని ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రీకరించింది. ప్రతిపక్షాలు నరేంద్రమోదీ సారథ్యంలోని బిజెపితో హోరాహోరీగా పోరాడు తున్నాయి. అయినా పెద్దగా విజయం సాధించడం లేదు. 2024 నాటికి కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బిజెపితో తలపడేందుకు సన్నద్ధం కాగలుగుతుందని తహతహలాడు తోంది. పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ బిజెపి ఎందుకో దేశంలోని సామాన్యులను నేటికీ దరిచేర్చుకోవడం లేదు. ప్రధాన సమస్యలపై స్పందిం చడం లేదు. ఆర్థిక సమస్యలను,ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. 2024 ఎన్నికలకు జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక పక్షాలు ఏ రూపంలో వస్తాయన్నదానికి స్పష్టత లేదు. సిబిఐ,ఈడీలతో పాటు అనేక వ్యవస్థల్నీ బిజెపి పెద్ద ఎత్తున ఉపయోగిం చుకుని ప్రత్యర్థుల్ని నిర్వీర్యం చేస్తోందన్న ఆరోపణలు పెరిగాయి. ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఇతర నేతలపైనే 95 శాతం పైగా సిబిఐ కేసులున్నాయి. ఇకపోతే ఏడాది చివరలో మరోమారు కరోనాకొత్త వేరియంట్ భయపెడుతోంది. ఇప్పటికీ దీనిపీడ విరగడ అయ్యిందన్న ధీమా రావడంలేదు. ఈ కారణంగా 2023 సంవత్సం ప్రజలకు ఎలాంటి ఆనందాన్ని ఇవ్వలేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వదిలిపెట్టి పాలకులు, పార్టీలో ఎన్నికల్లో గెలవడమెలా...అన్న విషయంలో వ్యూహకర్తలతో మంతనాలు చేస్తున్నారు. ఈ తరహా రాజకీయాలు పోనంతవరకు దేశం బాగుపడదని గుర్తించాలి.

# అవినీతి మరక అంటితే సిఎం అయినా లెక్కలేదు

**- గతంలో తమిళనాడు సిఎంగా జయలలితపై అవినీతి కేసు - జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌కు అదేగతి**





**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ కేసులో ఆమ్ ఆద్మి పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేయడంతో ఇప్పుడు అనేక ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిఎంగా అధికారంలో ఉండగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని దర్యాప్తు సంస్థలు అరెస్టు చేయవచ్చా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. దీనికి చట్టం ఏం చెబుతోంది..? అందుకు సంబంధించిన విధివిధానలు ఏమిటి అనే విషయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. అయితే తమిళనాడు సిఎంగ ఆఉన్న సమయంలో జయలలితపై అవినీతి కేసులు నమోదయ్యాయి. ఆమెను అరెస్ట్ చేసే సమయం రావడంతో రాజీనామా చేసి, తన స్థానంలో పన్నీరు సెల్వంను సిఎంగా చేసి సందర్భం ఉంది. ఇకపోతే చట్టం దృష్టిలో ప్రతి భారతీయుడు సాధారణ వ్యక్తే.అన్నది రాజ్యాంగం చెబుతోంది. ఇందుకు ఎటువంటి నిబంధనలు లేనందువల్ల వారిపై క్రిమినల్ నేరం నమోదైతే దేశ ప్రధానమంత్రినైనా అరెస్ట్ చేయవచ్చుని నిపుణులు అంటున్నారు. పాలకుల నుంచి సాధారణ వ్యక్తుల వరకు ఈ నియమం అందరికీ వర్తిస్తుందని చెబుతున్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతిని మాత్రమే పదవిలో ఉన్నప్పుడు అరెస్టు చేయడానికి వీలులేదు. ఆర్టికల్ 361 ప్రకారం భారత రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు.. వారి అధికార విధులకు సంబంధించి కోర్టులకు జవాబుదారీగా ఉండరు. ఈ నిబంధన కింద రాష్ట్రపతి, గవర్నర్ తన పదవికి సంబంధించిన అధికారాలు, విధులను అమలు చేయడం, వారు చేసిన, చేయాలనుకుంటున్న ఏదైనా చర్యకు ఏ న్యాయస్థానానికి జవాబుదారీగా ఉండనవ సరం లేదు. ఈ ప్రత్యేక మినహాయింపు ఒక్క రాష్ట్రపతి, గవర్నర్‌లకు మాత్రమే ఉంటుంది. అందువల్ల వారు పదవిలో ఉన్నప్పుడు క్రిమినల్ నేరాలలో కూడా అరెస్ట్ చేసే అధికారం ఎవరికీ లేదు. పదవీ విరమణ అనంతరం మాత్రమే వారిపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. వీరి పదవీకాలం ముగిసే వరకు సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్‌ల నుంచి నిరోధించవచ్చు. కానీ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు ఈ రక్షణ ఉండదు. చట్టం ముందు అందరూ సమానమనేది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రికి కూడా వర్తిస్తుంది. అందుకే వివిద సందర్భాల్లో కొందరు రాజీనామా చేసిన సందర్భాలు ఉన్నాయి. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 నిబంధనల ప్రకారం.. కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేస్తే ఏ వ్యక్తినైనా అరెస్టు చేయవచ్చు. నిందితుడు పరార్ అయ్యే అవకాశం ఉందని, సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తాడని, చట్టపరమైన పక్రియ నుంచి తప్పించుకునే విధంగా ప్రవర్తిస్తాడనడానికి తగిన కారణం ఉంటే మాత్రమే వారిని అరెస్టు చేయాలి. ఈ లెక్కన ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసే అధికారం రాజ్యాంగం ప్రకారం ఉంటుంది. అయితే సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 135 ప్రకారం.. పార్లమెంటు సభ్యులు 40 రోజుల ముందు, 40 రోజుల తర్వాత, పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో అరెస్టు చేయడానికి వీలులేదు. మూడు పార్లమెంటు సమావేశాలు ఒక్కొక్కటి 70 రోజులు ఉండటంతో, దాదాపు 300 రోజుల వరకు వీరిని అరెస్ట్ చేసే అధికారం ఉండదు. ఈ రక్షణ కేవలం సివిల్ కేసులకు మాత్రమే వర్తిస్తుంది. ఇతర నేరాల విషయంలో రాజ్యసభ, లోక్‌సభ సభ్యులెవరికీ రక్షణ ఉండదు.దేశ చరిత్రలో అత్యంత వివాదాస్పద రాజకీయనాయకుల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఒకరు. విలక్షణమైన వ్యక్తిత్వంతో తమిళనాడు రాష్ట్రానికిపలుమార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి దేశంలో మొట్టమొదటి సారి అరెస్ట్ అయిన సిట్టింగ్ ముఖ్యమంత్రిగా పేరుగాంచారు. గ్రామాలకు కలర్ టీవీ సెట్ల కొనుగోలులో అవినీతికి పాల్పడినందుకు ఆమెను డిసెంబర్ 7, 1996న అరెస్టు చేయగా.. నెలపాటు జైలులో ఉన్నారు. ఇలా జార్ఖండా సిఎం, ఇప్పుడు కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు.

# కులగణనపై రాజకీయ తిరకాసు

జనగణన చేస్తే ఓబీసీల జనగణన చేయాల్సి ఉంటుందని భావించినందువల్లే బిజెపి ప్రభుత్వం కుల జనగణనను వ్యతిరేకిస్తోందని దేశ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కులం ఆధారంగా జనగణన వల్ల సామాజిక, రాజకీయ భావోద్వేగాలు చెలరేగుతాయని కొందరు సామాజిక శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. కులగణన చేయాలన్న డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. దీనికితోడు మహిళా బిల్లులో రిజర్వేషన్ల కోసం విమర్శలు పెరిగాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల లోపు జనగణన చేయడం సాధ్యమయ్యే అవకాశాలు కనపడడం లేదు. భారత రిజిస్ట్రార్ జనరల్ మాటిమాటికీ జనగణనను వాయిదా వేస్తూ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖలు రాస్తున్నారు. కేంద్రం కూడా ఈ ఏడాది బడ్జెట్‌లో జనగణనకు కేటాయించిన నిధులను భారీగా తగ్గించి ఇప్పట్లో జనగణన చేసే ఉద్దేశం లేదని పరోక్షంగా ప్రకటించింది.

బహుశా తమకు రాజకీయంగా ప్రయోజనం ఉంటుందని భావించడం వల్లనే కుల జనగణన జరగాలని ఇటీవల ఇండియా కూటమి డిమాండ్ చేసింది. 1931లో జరిగిన కుల ఆధారిత జనగణనలో దేశంలో 52 శాతం ఓబీసీలు ఉన్నారని తేలింది. మండల్ కమిషన్ కూడా ఇదే శాతాన్ని నిర్ధారించింది. అప్పటి నుంచీ ఓబీసీలను లెక్కించే జనగణన దేశంలో జరగనే లేదు. దళితులు, ఆదివాసీల లెక్కతేలినా ఓబీసీలకు సంబంధించి జాతీయ స్థాయి డేటా ఎక్కడా లేదు. కుల జనగణన జరిగితే దేశంలో ముఖ్యంగా బిహార్, యూపీ వంటి రాష్ట్రాల్లో సామాజిక న్యాయ రాజకీయాలకు తావిచ్చినట్లవుతుంది. వారి ఆర్థిక, విద్యాపరమైన సామాజిక వెనుకబాటుతనం, వివిధ రాష్ట్రాల్లో వారి జనాభా, న్యాయవ్యవస్థ, విద్యారంగం, వివిధ ప్రభుత్వ సంస్థల్లో వారి వాటా గురించి చర్చ జరుగుతుంది. ఇప్పటికే బిహార్‌లో జనతాదళ్ (యునైటెడ్), రాష్ట్రీయ జనతాదళ్ ప్రభుత్వం కుల ఆధారిత సర్వేను నిర్వహించింది. దీని వల్ల అణగారిన వర్గాలకు ప్రయోజనం జరుగుతుందని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అన్నారు. ఈ సర్వేను పాట్నా హైకోర్టు కూడా సమర్థించింది. నిజానికి మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికలపై దృష్టి సారించిందని కొద్ది రోజులుగా ఉధృత ప్రచారం జరుగుతూ వచ్చింది. జమిలి ఎన్నికల గురించి అందరూ ఆలోచిస్తున్న వేళ మోదీ కేబినెట్ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ఎజెండాలో ప్రస్తావించకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి సమావేశాలు ప్రారంభమయ్యే వరకూ రహస్యంగా ఉంచి సమావేశాల రెండో రోజు అనుబంధ జాబితాలో చేర్చింది. బిల్లుపై అందరి ఏకాభిప్రాయం కావాలనుకుంటున్న మోదీ ప్రభుత్వం కనీసం అఖిలపక్ష సమావేశంలోనైనా ఆ బిల్లు గురించి ఎందుకు ప్రస్తావించలేదు. మహిళా రిజర్వేషన్ తెర ముందుకు వచ్చిన ప్రతిసారీ ఓబీసీల రిజర్వేషన్‌పై చర్చ తీవ్రతరమవుతుందని తెలిసినప్పటికీ మోదీ ప్రభుత్వం ఈ చర్చను పెద్దగా పట్టించుకోవడం లేదని అర్థమవుతోంది. 1996లో దేవెగౌడ ప్రభుత్వ హయాంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు అణగారిన మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కావాలని ఓబీసీ నేతలు డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మాదిరే వెనుకబడిన కులాలకు చెందిన మహిళలకు చట్టసభల్లో కూడా రిజర్వేషన్ కల్పించాలని అప్పుడు బిజెపి నేత ఉమాభారతి డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాల మహిళలే అత్యధికంగా కష్టాల పాలవుతున్నారని గుర్తు చేశారు. ఈ బిల్లుపై దేవెగౌడ ప్రభుత్వం శరద్ పవార్, మమతా బెనర్జీ ప్రభృతులతో ఏర్పాటు చేసిన సెలెక్ట్ కమిటీ కూడా ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. వాజపేయి హయాంలో కూడా ఓబీసీ నేతలు ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్‌లు మహిళా రిజర్వేషన్ బిల్లు వల్ల కేవలం అగ్రవర్ణాల మహిళలకే ప్రయోజనం జరుగుతుందని వాదించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఓబీసీలకు సంబంధించి చర్చను మరోసారి రేకెత్తించే అవకాశాలున్నాయి. దీని వల్ల ప్రతిపక్ష కూటమిలో చీలిక తేవాలన్నదీ కూడా మోదీ ప్రభుత్వ ఉద్దేశం కావచ్చు. మమతా బెనర్జీ వంటి నేతలు కుల జనగణనను అంగీకరించడం లేదు. కుల జనగణనను అడ్డుకోవడానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే రోహిణీ కమిషన్ నివేదికను ఒక అస్త్రంగా వాడుకోవాలని నిర్ణయించినట్లు కనపడుతోంది. ఓబీసీల్లో అత్యంత వెనుకబడిన వర్గాలను బిజెపి తమ వైపునకు ఇప్పటికే తిప్పుకునేందుకు ఉత్తరాదిన చేసిన ప్రయత్నాలు విజయవంతం అయ్యాయి. ఓబీసీల్లో అత్యంత వెనుక బడిన వర్గాలకు న్యాయం జరగలేదని, రిజర్వేషన్లు కేవలం 10 ఓబీసీ వర్గాలకే ప్రయోజనం చేకూర్చాయని, 983 ఓబీసీ వర్గాలకు సున్నా నుంచి మూడు శాతం మేరకే ప్రయోజనం దక్కిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రోహిణీ కమిషన్ నివేదిక ప్రతిపాదన ప్రకారం ఓబీసీల ఉపవర్గీకరణ జరిగితే అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం ద్వారా వారిలో తమ బలం మరింత పెంచుకోవచ్చునని బిజెపి భావిస్తోంది. మోదీ ప్రభుత్వం జనగణన చేసినప్పటికీ కుల ఆధారిత జనగణన చేసే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. దేశంలోని 95 కోట్ల మంది ఓటర్లలో దాదాపు 46 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారని, పురుషుల కంటే ఎక్కువగా ఓటింగ్‌లో మహిళలే పాల్గొన్నారని గణాంక వివరాలు చెబుతున్నాయి. అందుకే మహిళా బిల్లుకోసం బిజెపి ఆరాట పడుతోందన్న విమర్శలు ఉన్నాయి.

# కాలం కలసిరాని నేతలు

**- ఊరించినట్లే ఊరించి పోతున్న పదవులు - అదృష్టం లేక డీలపడుతున్న నాయకులు**

**హైదరాబాద్:** పదవులు ఊరికే రావు. పైగా చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాలంటే ఆషామాషీ కాదు. కష్టపడ్డా.. కొట్లాడినా.. కాసులు పోగొట్టుకున్నా అదృష్టం కూడా ఉండాలి. బహుశా అది లేకే.. ఆ ముగ్గురు నేతలకు పదవులు అందని ద్రాక్షగా మారాయనే టాక్ వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం క్రియాశీలకంగా వ్యవహరించారు. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. దశలవారీగా ఉద్యమాలు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచారు. రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారు. ఉద్యమ సమయమంతా బీఆర్ఎస్‌కు అనుకూలంగా కేసీఆర్ వెంటే నడిచారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక.. కోదండరాంను పక్కన పెట్టారు. ఎలాంటి పదవులు దక్కకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. కోదండరాంను రాజ్యసభకు పంపిస్తారని లేందంటే ఎమ్మెల్సీగా చేసి మంత్రి పదవి ఇస్తారని ఇలా రకరకాల ప్రచారం జరిగింది. కానీ అవేవీ జరగలేదు. పైగా కేసీఆర్‌కు కోదండరాం మధ్య గ్యాప్ పెరిగింది. ఆ తర్వాత తెలంగాణ జన సమితి పేరుతో పార్టీ పెట్టారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు. దీంతో ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రభుత్వం నామినేట్ చేసింది. కోదండరాంను ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదముద్ర వేశారు. ఇక ప్రమాణమే ఆలస్యం అనుకున్నారంతా. కానీ అంతలోనే హైకోర్ట్ ట్విస్ట్ ఇచ్చింది. ఎమ్మెల్సీల నియామకంపై బీఆర్ఎస్ నేత శ్రవణ్ హైకోర్టులో సవాల్ చేశారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై విచారణ తేలే వరకు ఎమ్మెల్సీల నియామకాలు ఆపాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. యథాతథ స్థితిని కొనసాగించాలంటూ ఆదేశాలిచ్చింది. దీంతో పదవి ఇలా వచ్చినట్టే వచ్చి అలా అగిపోయింది. వ్యక్తిగత హోదాలో ప్రజల కోసం పోరాడిన కోదండరాంను.. పదవి ఇప్పటికీ ఊరిస్తూనే ఉంది. అలాగే కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌కి దురదృష్టం నీడలా వెంటాడుతూనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి సీటు అద్దంకి దయాకర్ ఆశించారు. అక్కడ శామ్యూల్‌కి అధిష్టానం టికెట్ కేటాయించింది.

ఆ సమయంలో ఎమ్మెల్సీ లేదా ఇతర పదవులు ఇస్తామని దయాకర్‌కి హామీనిచ్చింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దయాకర్ కు ఛాన్స్ ఇస్తారని అనుకున్నారు. కానీ, చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం మరొకరికి ఛాన్స్ ఇచ్చింది. పదవి వచ్చినట్టే వచ్చి చేజారింది. అదృష్టం కూడా కలసి రాలేదు. దాసోజు శ్రవణ్.. నల్గొండ జిల్లాకు చెందిన నేత. తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త, విద్యావేత్త, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉంటాయి. మేధావిగా పేరుంది. మంచి వాక్చాతుర్యం, ప్రతిపక్షాలకు కౌంటర్ ఇవ్వడం, మీడియా డిబేట్‌లో పార్టీ గళం వినిపించేవారిలో దాసోజు ముందు వరుసలో ఉంటారు. ప్రజా రాజ్యం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలో పని చేసిన శ్రవణ్.. తిరిగి బీఆర్ఎస్‌లో చేరికతో ఎమ్మెల్సీ అవకాశం అందిపుచ్చుకున్నారు. ప్రజారాజ్యం పార్టీలో వ్యవస్థాపక పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, అధికారిక ప్రతినిధిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడిగా, బీఆర్ఎస్ తరపున అపెక్స్ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. అయితే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయడంతో ఫుల్ ఖుషీ అయ్యారాయన. అయితే గవర్నర్ కోటా కింద ప్రతిపాదించిన శ్రవణ్‌ను తమిళి సై తిరస్కరించారు. సాహిత్యం, వైజ్ఞానిక శాస్త్రం, కళలు, సమాజ సేవ రంగాల్లో అనుభవం లేదని శ్రవణ్ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి నోచుకోకుండాపోయారు. ఇకపోతే ఎన్టీఆర్ సిఎంగా ఉన్న సమయంలో సీతాఫల్ మండికి చెందిన నేత నోముల ప్రకాశ్‌కు టిడిపి టిక్కెట్ ఖరారు అయ్యింది. కానీ అర్ధరాత్రి మోహన్‌బాబు రంగప్రవేశ్ చేసి ఆ టిక్కెట్‌ను తలసానికి ఇప్పించారు. తలసాని దశ తిరిగి అప్రతిహతంగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. నోముల ప్రకాశ్ అడ్రస్ లేకుండా పోయారు. తెల్గీ స్టాంపుల కుంభకోణంలో ఇరుక్కుపోయిన కృష్ణయాదవ్ తిరిగి ప్రస్థానం ప్రారంభించినా అదృష్టం కలసిరావడం లేదు. మొన్నటి ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి ఓటమి పాలయ్యారు. ఇలా ఎందరినో దురదృష్టం వెన్నాడుతూనే ఉంది.

# బిఆర్ఎస్‌కు పొగపెడుతున్న రాజకీయాలు !

రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్ధాంత నిబద్ధతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని బేరీజు వేసుకుంటున్నారు. కెసిఆర్ నేర్పిన సిద్ధాంతం ఇది. ఆయన నేర్పిన సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యే నను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ ముద్ర వేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలుచెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. కానీ ప్రచారంలోనే అభివృద్ధిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్ అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. బిఆర్ఎస్ విషయంలో ఇదే జరిగింది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈ కాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది.

# జలమే మానవాళికి జీవనాధారం



**బెంగళూరు:** బెంగళూరులో నీటి సమస్య తీవ్రం కావడంతో మనమెంతగా దూరదృష్టి లేకుండా మనుగడ సాగిస్తున్నామో అర్థం చేసుకోవచ్చు. నీటి వనరులను ధ్వంసం చేయడం, చెరువుల, కాలువను ధ్వంసం చేయడం వల్ల తీరని నీటి సమస్యను ఎదుర్కొంటున్నాం. తాగడానికి నానా తంటాలు పడుతున్నాం. కర్నాటక పరిస్థితులు మనకు ఓ హెచ్చరిక కావాలి. నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదు. అసలు జీవ పరిణామం ప్రారంభమైందే సముద్ర గర్భంలో అనే విషయం తెలిసిందే. ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నాం. అవసరానికి మించి వాడుతూ వాటిని వృథా చేస్తున్నాం. దీంతో సమీప భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరిగే రోజులు కూడా రానున్నాయనడంలో ఆశ్చర్యమేమీ లేదంటే అతిశయోక్తి కాదేమో. ఈ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే ఐక్యారాజ్య సమితి 'ప్రపంచ జల దినోత్సవం' అంటే వరల్డ్ వాటర్ డే ను నిర్వహిస్తున్నది. ప్రతియేటా మార్చి 22న దీనిని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. వరల్డ్ వాటర్ డే.. పది ఆసక్తికర విషయాలు గగమనించాలి. ప్రపంచంలో నేడు ప్రతి ముగ్గురిలో ఒకరికి శుద్ధమైన తాగునీరు దొరకడం లేదు. 2050 నాటికి భూమి మీద నివసిస్తున్న వారిలో సుమారు 5.7 బిలియన్ల అంటే 500 కోట్ల మంది సంవత్సరానికి ఒక నెల పాటు నీటి కొరత ఎదుర్కొన నున్నారని అంచనా. మంచి నీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రతి యేటా 3,60,000 వేల మంది శిశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. గ్లోబల్ వార్మింగ్‌ను పూర్వస్థాయి కంటే 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేస్తే వాతావరణ ప్రేరిత నీటి ఒత్తిడిని 50 శాతం వరకు తగ్గించవచ్చు. గత దశాబ్దంలో 90 శాతానికి పైగా విపత్తులు తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగానే తలెత్తాయి. 2040 నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఇంధన డిమాండ్ 25 శాతానికి, నీటి డిమాండ్ 50 శాతానికి పైగా పెరగనుందని అంచనా. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా అందరికీ నీరు, పారిశుధ్యం కల్పించాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. 2018-2028 దశాబ్దాన్ని 'వాటర్ ఫర్ సస్టైనెబుల్ డెవలప్‌మెంట్'గా ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాఠశాలలో సగానికంటే ఎక్కువ స్కూళ్లలో విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్ సౌకర్యాలు లేవు. కనీసం చేతులు కడుక్కోవడానికి నీరు, సబ్బు కూడా అందుబాటులో లేని స్కూళ్లు కూడా చాలా ఉన్నాయి. అపరిశుభ్రమైన నీరు తాగి ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 2,97,000 మంది అంటే సుమారు రోజుకు 800 మంది పిల్లలు అతిసారం బారిన పడి చనిపోతున్నారు. ఈ కారణాల చేత ప్రతి ఒక్కరూ నీటి ఆవశ్యకతను గుర్తించి వాననీటిని ఒడిసి పట్టడమే కాకుండా,నీటినిజాగ్రత్తగా వాడుకునే విధంగా వ్యవహరించాలి.

# మద్దతు ధరల మర్మం !

కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సాగుచట్టాలను రద్దు చేసినా..రైతులకు ఇచ్చిన హామీలను



అమలు చేయడం లేదు. వ్యవసాయాన్ని ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. సాగుచట్టాలను రద్దు చేయాలని ఉద్యమిస్తే తప్ప ..ఆ ఉద్యమ ఉధృతికి తాళలేక చివరికి వాటిని ఉపసంహరించుకొంటున్నట్టు మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. కానీ ఏడాదిపాటు రైతులు ఉద్యమించడం వల్ల ఎందరో బలయ్యారు. ఈనిపై కించిత్తు కూడా విచారం వ్యక్తం కాలేదు. ఈ సందర్భంగా మొత్తం 23 పంటలకు మద్దతు ధరల హామీ ఇస్తూ చట్టాన్ని చేయాలన్న అన్నదాతల అసలు డిమాండ్ ఇంత వరకు నెరవేరలేదు. దీనిపై చర్చలు జరిపి చట్టాన్ని తెస్తామని ఇచ్చిన హామీని ప్రధాని మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఇతర అన్ని సరకులకు, సామగ్రికి లాభసాటి ధరలను నిర్ణయించి అమ్ముకొనే స్వేచ్ఛ వాటి ఉత్పత్తిదారులకు వుండగా, ఒక్క వ్యవసాయ ఉత్పత్తుల విషయంలోనే రైతుకు అటువంటి స్వేచ్ఛ లేకపోడం దారుణం.అన్నదాతలు చేసుకున్న పాపామో ఏమో కానీ మద్దతు ధరల కోసం ఏటా ఎదురుచూపులే. అన్యాయంగా రైతుల శ్రమ మీద దళారులు బాగు పడుతున్నారు. పంటలు పండించిన రైతులు మాత్రం రోజురోజుకీ కుంగిపోతున్నారు. ఈ దుస్థితి తొలగా లంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా అసలు ఖర్చుకి రైతు ఇంటిల్లిపాది చేసే శ్రమ విలువ ను కూడా చేర్చి ఆ మొత్తానికి ఒకటిన్నర రెట్లు మద్దతు ధరగా నిర్ణయించవలసి వుంది. రైతు కోసం ఏదైనా చేస్తామంటారు గాని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు యధాతథంగా ఇంత వరకు అమలు చేయలేక పోతున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం అయ్యేది. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయా నికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇవ్వాలి. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసు కనుక అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే అలాంటిదేమీ లేకపోగా కంటితుడుపు చర్యలతో కాలం నెట్టు కొస్తున్నారు. ఇటీవల చెరకు మద్దతు ధరలను పెంచారు. చెరకు ధరను రూ. 10 పెంచి క్వింటాలు రూ. 315కి చేర్చింది. యూరియా సబ్సిడీని కొనసాగించాలని నిర్ణయించింది. సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని ప్రోత్సహిం చడానికి ప్రత్యేక పథకాన్ని అమలు చేయదలచింది. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయాలను తీసుకొన్నది. 2024 ఏప్రిల్‌లో వచ్చే చెరకు పంటకు ఈ కొత్త ధర వర్తిస్తుంది. వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ఈ నిర్ణయాలు తీసుకొన్నట్టు బోధపడుతున్నది. చెరకు అత్యధికంగా పండించే రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో వుండగా, రెండో స్థానంలో మహారాష్ట్ర, మూడో స్థానంలో కర్ణాటక వున్నాయి. ఇక్కడ రైతులను మచ్చిక చేసుకునేందుకే ఈ పెంపు ప్రతిపాదన అన్నది వేరుగా చెప్ప నక్కర్లేదు. అయితే స్వాతంత్య వజ్రోత్సవాల బహుమతిగా 2022 23 ఆర్థిక సంవత్సరంలోనే దేశంలోని రైతుల అందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోడీ చేసిన వాగ్దానం మరచిపోయారు. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడుతున్నందున రైతులు సాగు మీద సంపాదిస్తున్న దానికి, తీర్చవలసిన అప్పుకి లంకె కుదరడం లేదు. వ్యవసాయ ఆదాయానికి మించి అప్పులు పేరుకుపోడంతో వున్న ఎకరా, అర ఎకరా భూమిని అమ్ముకొని కౌలు రైతులుగానో, వ్యవసాయ కార్మికులుగానో మారిపోతున్న రైతులు దేశంలో ఎంతో మంది వున్నారు. ఆడపిల్ల పెళ్ళి చేయలేక ఉరి తాడును ఆశ్రయిస్తున్న వారున్నారు. రైతులకు ఇంత చేశాం, అంత చేశాం అని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం 2020 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ వరకు దాదాపు ఏడాదిన్నర కాలం ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చరిత్రాత్మకమైన రైతు ఉద్యమం వల్ల రైతులకు గట్టిగా చేసిందేమీ లేదు. మూడు నల్ల చట్టాలను వారి ముందు ఉరి తాళ్ళ మాదిరిగా వేలాడ దీసి రెచ్చగొట్టి ఉద్యమంలోకి లాగిన తీరును దేశం ఇంకా మరచిపోలేదు. ఈ క్రమంలో మద్దతు ధరలు మరింతగా పెరగాలి. వ్యయసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి. వారికి కావాలసిన వసతులను సమకూర్చి దేశంలో దీనిని అగ్రగామిగా నిలబెట్టాలి. అంతేకా కుండా... ఆదాయవనరుగా తీర్చిదిద్ది నిరుద్యోగాన్ని నిర్మూలించేలా చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించాలి. అప్పుడే వ్యవసాయం బతికిబట్ట కలదు. తాజాగా చెరుకుకే కాకుండా మిగతా పంటలకు కూడా మద్దతు ధరలను పెంచాలి.

# సినిమా



## ప్రశాంత్‌నీల్ డైరెక్షన్‌లో ఊర్వశీ రౌతేలా ప్రత్యేక పాత్ర

గత కొద్ది రోజులుగా బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు మీడియాలో మారు మ్రోగిపోతోంది. నిజానికి ఊర్వశీ రౌతేలా టాలీవుడ్ లోకి 2023లో అడుగు పెట్టిన ఏడాదే 'వాల్తేర్ వీరయ్య'తో పాటు 'ఏజెంట్', 'బ్రో' , 'స్కంద' మూవీస్ లో స్పెషల్ సాంగ్ లో నర్తించి భారీ ఎత్తున సందడి చేసేసింది. అయితే అప్పటికే ఆమె 'బ్లాక్ రోజ్' అనే ద్విభాషా చిత్రం (తెలుగు, హిందీ)లో హీరోయిన్ గా నటించింది కానీ అదింకా విడుదలకు నోచుకోలేదు. ఇక బాలకృష్ణ సరసన ఏ ముహూర్తాన ఊర్వశీ రౌతేలా 'డాకు మహరాజ్'లో నటించిందో కానీ ఆమె ప్రతి కదలిక అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఆమెతో కలిసి బాలకృష్ణ వేసి స్టెప్పులు సోషల్ మీడియాలో పాజిటివ్ గానూ నెగెటివ్ గానూ కూడా వైరల్ అయ్యాయి. దానికి తోడు ఇటీవల ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాగానే... ఆమె సన్నివేశాలను, పాటను తొలగించారనే ప్రచారం జరిగిపోయింది. కానీ అందులో నిజం లేదని తెలిసింది. అయితే... ఓటీటీలో వివిధ భాషల్లో స్ట్రీమింగ్ కాగానే ప్రేక్షకులు బ్రహ్మ రథం పట్టేస్తున్నారు. ఇది చాలదన్నట్టుగా ఇప్పుడు ఈ అందాల ముద్దుగుమ్మ జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించబోతోందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను దర్శకుడు ప్రశాంత్ నీల్ మొదలెట్టాడు. అందులో ఊర్వశీ నటిస్తోందని, వచ్చే షెడ్యూల్ లో ఆమె జాయిన్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్డ్ కోల్ కతా బ్యాక్ డ్రాప్ లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

## ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి : తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది.



# క్రీడా న్యూస్

## గుజరాత్ చేతిలో రైజర్స్ ఓటమి..

### - అభిషేక్ ఒంటరి పోరాటం వృథా - రాణించిన గిల్, బట్లర్



అహ్మదాబాద్: ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్నది. గెలిస్తే కానీ రేసులో నిలువలేని పరిస్థితుల్లో జట్లు కడదాకా కొట్లాడుతున్నాయి. లీగ్‌లో తీవ్ర ఒడిదొడుకులతో సతమతమవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ అభిమానులను మళ్లీ నిరాశపరిచింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రైజర్స్ 38 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమిపాలైంది. గుజరాత్ నిర్దేశించిన 225 పరుగుల లక్ష్యఛేదనలో హైదరాబాద్ 20 ఓవర్లలో 186/6 స్కోరుకు పరిమితమైంది. అభిషేక్‌శర్మ(41 బంతుల్లో 74, 4ఫోర్లు, 6సిక్స్‌లు) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నా లాభం లేకపోయింది. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ రెండేసి వికెట్లు తీశారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన టైటాన్స్.. శుభ్‌మన్ గిల్ (38 బంతుల్లో 76, 10 ఫోర్లు, 2 సిక్స్‌లు), జోస్ బట్లర్ (37 బంతుల్లో 64, 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), సాయి సుదర్శన్ (23 బంతుల్లో 48, 9 ఫోర్లు) దంచేయడంతో 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 పరుగుల భారీ స్కోరు సాధించింది.

**సన్‌రైజర్స్ ఢమాల్:**

భారీ ఛేదనను సన్‌రైజర్స్ దూకుడుగానే ఆరంభించింది. ట్రావిషేక్ జోడీ భారీ మెరుపులు మెరిపించకపోయినా వేగంగానే పరుగులు రాబట్టి మంచి ఆరంభాన్నే అందించారు. సిరాజ్ తొలి ఓవర్లో రెండో బంతిని అభిషేక్.. లాంగాఫ్ మీదుగా సిక్స్‌తో ఛేదనను ప్రారంభించాడు. నాలుగు బౌండరీలతో హెడ్ జోరు మీదే కనిపించాడు. కానీ ప్రసిద్ధ్ బౌలింగ్‌లో రషీద్ ఖాన్ సూపర్ క్యాచ్‌తో అతడు వెనుదిరగాల్సి వచ్చింది. అభిషేక్, ఇషాన్ కిషన్ (13) క్రీజులో ఉన్నా 5-10 ఓవర్ల మధ్య హైదరాబాద్ చేసింది 40 పరుగులే. అభిషేక్ స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించకపోగా ఇషాన్ వైఫల్యం కొనసాగింది.

కొయెట్జ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో అభిషేక్ హాఫ్ సెంచరీ పూర్తయింది. ఫిఫ్టీ తర్వాత అభిషేక్ గేర్ మార్చినా అప్పటికే ఛేదించాల్సిన రన్‌రేట్ 15కు పెరిగిపోయింది. క్లాసెన్ కూడా భారీ షాట్లు ఆడలేకపోయాడు. ఆరు ఓవర్లలో హైదరాబాద్ విజయానికి 98 పరుగులు అవసరమవగా.. వెంటవెంటనే వికెట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. గుజరాత్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో క్లాసెన్(23), అనికేత్(3), మెండిస్(0) నిరాశపరిచారు. అభిషేక్ ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేక రైజర్స్ ఏడో ఓటమిని ఖాతాలో వేసుకుంది.

**టాపార్డర్ దూకుడు:**

సీజన్ ఆరంభం నుంచీ నిలకడగా రాణిస్తున్న గుజరాత్ టాపార్డర్.. సన్‌రైజర్స్‌తోనూ దానిని కొనసాగించింది. టాప్-3 బ్యాటర్లు సాయి, గిల్, బట్లర్ ధాటిగా ఆడటంతో టైటాన్స్ మరోసారి భారీ స్కోరు సాధించింది. ఓపెనింగ్ ద్వయం సాయి, గిల్ తొలి వికెట్‌కు 6.5 ఓవర్లలోనే 87 పరుగులు జోడించి టైటాన్స్‌కు మెరుపు ఆరంభాన్ని అందించారు. సాయి అయితే బౌండరీల వర్షం కురిపించాడు. షమీ మూడో ఓవర్లో ఐదు ఫోర్లతో 20 పరుగులు రాబట్టాడు. కమిన్స్ వేసిన మరుసటి ఓవర్లో గిల్.. 4, 4, 6తో విజృంభించడంతో 4 ఓవర్లకే గుజరాత్ స్కోరు ఫిఫ్టీ మార్కును దాటింది. హర్షల్ ఓవర్లోనూ సుదర్శన్ నాలుగు ఫోర్లు కొట్టాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన అన్సారీ.. 7 ఓవర్లో ఐదో బంతికి సుదర్శన్‌ను ఔట్ చేయడంతో టైటాన్స్ తొలి వికెట్ కోల్పోయింది. అతడి స్థానంలో వచ్చిన బట్లర్ కూడా బ్యాట్‌కు పనిచెప్పడంతో గుజరాత్ స్కోరు ఓవర్‌కు 12 పరుగులకు తగ్గకుండా దూసుకెళ్లింది. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 37 బంతుల్లోనే 62 పరుగులు జోడించారు. షమీ పదో ఓవర్లో ఎక్స్‌ట్రా కవర్స్ దిశగా బౌండరీతో గిల్ వరుసగా మూడో అర్ధ శతకం సాధించాడు. ఈ సీజన్‌లో గిల్‌కు ఇది ఐదో ఫిఫ్టీ. గిల్ రనౌట్ అవడంతో బాదుడు బాధ్యతను బట్లర్ తీసుకున్నాడు. అన్సారీ బౌలింగ్‌లో 6, 4తో హాఫ్ సెంచరీ చేసిన బట్లర్.. హర్షల్ ఓవర్లో బౌండరీ, సిక్సర్‌తో టైటాన్స్ స్కోరు 200 పరుగుల మార్కును దాటింది.

## లంకకు తొలి విజయం

కొలంబో: స్వదేశంలో జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో శ్రీలంక



మహిళల జట్టు బోణీ కొట్టింది. శుక్రవారం కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో లంక 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది. డెర్క్‌సెన్ (61), లారా (46) ఆ జట్టును ఆదుకున్నారు. లంక బౌలర్లలో మల్కి (4/50), విహంగ (3/41) రాణించారు. స్వల్ప ఛేదనను శ్రీలంక 46.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పూర్తి చేసింది. హర్షిత సమరవిక్రమ (77), కవిష (61) నాలుగో వికెట్‌కు 128 పరుగులు జోడించి లంక విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ సౌతాఫ్రికాకు ఇది రెండో పరాభవం.

Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656